ప్రజాశక్తి
మంగళవారం 5 ఆగస్టు 2025 8 పేజీలు



తిరుపతి చిత్తూరు

పనిచేయాలంటే '5జీ' ఇవ్వాల్సిందే..!

పాత ఫోన్లు మూటగట్టి అంగన్‌వాడీల నిరసన

11 లో

పిడుగుపాటుకు పది మేకలు మృతి

12 లో

'సివిల్'..విఆర్'ఎస్'

టిటిడి ఇంజినీర్లకు పని ఒత్తిడి

2 లో

శెట్టిపల్లి భూబాధితులు 'ఫైర్'

ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర నిరసన
తుడా కార్యాలయం వద్ద భారీ ధర్నా
నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరిక

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'శెట్టిపల్లి భూ సమస్యను ఏళ్ల తరబడి పట్టించుకోకుండా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని, ఇదే నిర్లక్ష్యం కొనసాగితే నిరాహారదీక్ష చేయడానికి వెనుకాడబోం' అని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు వెల్లడించారు. సోమవారం తుడా కార్యాలయం ఎదుట శెట్టిపల్లి భూ సాధన కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున దర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమం మధ్యాహ్నం ఒంటిగంట వరకూ కొనసాగింది. సిపిఎం నగర నాయకత్వం పెద్దఎత్తున పాల్గొని సంఘీభావం ప్రకటించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్‌పూలింగ్ వ్యవహారం దశాబ్దకాలంగా కొనసాగుతోందని, 2019లో టిడిపి హయాంలో ప్రారంభమైన భూసేకరణ సమస్యను గత ఆరేళ్లుగా టిడిపి, వైసిపి ప్రభుత్వాలు నాన్చివేత ధోరణితో శెట్టిపల్లి భూబాధితులకు తీవ్ర అన్యాయం చేశాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా పరిష్కరించే దిశగా అడుగులు వేయడం లేదన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా రెవెన్యూ శాఖా మంత్రే

2 లో

వార్త తరువాయి..

శెట్టిపల్లి భూబాధితులు 'ఫైర్'

అయినా మూడువేల కుటుంబాలకు మేలు చేసేలా నిర్ణయాలు లేవన్నారు. శెట్టిపల్లి భూముల అభివృద్ధి వ్యవహారం తుడాకు అప్పజెప్పి సంబంధించిన జీవోను విడుదల చేస్తామని చెప్పి ఒకటిన్నర సంవత్సరం పూర్తవుతున్నా ఆ పని ఇంతవరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. 2018-19లో ఏదైతే జీవో జారీ చేశారో ఆ జీవో ప్రకారం వెంటనే లే ఔట్లు వేసి కొనుగోలు చేసిన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ హామీ మేరకు ప్రతి ఒక్కరికి రెండు సెంట్లు స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఆందోళన తీవ్రతరం చేస్తామని, నిరాహారదీక్షకూ వెనుకాడబోమని హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని తుడా కార్యాలయం వద్ద తానే స్వయంగా నిరాహారదీక్షకు నాయకత్వం వహిస్తానని వెల్లడించారు.

వచ్చే క్యాబినెట్‌లో పరిష్కరిస్తాం

డాలర్స్ దివాకర్‌రెడ్డి, తుడా ఛైర్మన్

శెట్టిపల్లి భూములకు త్వరలోనే పరిష్కారం చూపుతామని, రైతులు అధైర్యపడొద్దు. తుడా ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే శెట్టిపల్లి భూముల్లో పర్యటించాను. సమస్యను పూర్తిగా తెలుసుకున్నా. ప్రస్తుతం శెట్టిపల్లి భూములు కార్పొరేషన్ పరిధిలో ఉన్నాయి. ఇంకా తుడాకు బదిలీ కాలేదు. త్వరలో జరిగే రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్‌లో శెట్టిపల్లి భూముల వ్యవహారాన్ని చర్చించి, భూములు తుడాకు బదిలీ అయ్యేలా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకుంటారు. తుడాకు బదిలీ అయిన వెంటనే అధికారుల సమక్షంలో సమస్యను పూర్తిగా పరిష్కరించేలా చర్యలు చేపడతాను.

ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి పోరాట కమిటీ కన్వీనర్ ఎ.రాధాక్రిష్ణ, లక్ష్మి, మాధవ్, బుజ్జి, చిన్న, హేమలత, నరేంద్ర, జయంతి, ఎండి శ్రీనివాసులు, సురేష్, శెట్టిపల్లి ప్లాట్ల బాధితులు పాల్గొన్నారు.

పాకాలలో ఒంటరి ఏనుగు హల్‌చల్

భయాందోళనలో గ్రామస్తులు

ప్రజాశక్తి - రామచంద్రాపురం (పాకాల)

పాకాల మండలం చింతలవంక, వల్లివేడు పరిసర గ్రామాల్లో ఒంటరిఏనుగు పంట పొలాలను ధ్వంసం చేస్తూ హల్‌చల్ చేస్తోంది. ఆదివారం అర్ధరాత్రి ఏనుగు సంచరించినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. కొమ్మిరెడ్డిగారిపల్లి క్రాస్‌రోడ్డు నుంచి కొత్తపల్లికి వెళ్లే రోడ్డు మార్గంలో రాత్రిపూట ప్రయాణం చేయరాదని ఫారెస్టు అధికారులు సూచించారు. కాకర్లవారిపల్లి, మొరవపల్లి, పుల్లావాండ్లపల్లి, కొండకిందపల్లి, నడుంపల్లి తదితర ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రాత్రుల్లో పొలాల వద్ద బస చేయడం, వ్యవసాయ పనులు చేయడం వంటివి చేయరాదన్నారు. ఒంటరి ఏనుగు సంచారంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏనుగు సంచారంపై 8309255631 నంబర్‌కు సమాచారం అందజేయాలని సూచించారు.

రాష్ట్రంలో కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ సక్సెస్

పలమనేరు : ఏపీలోని చిత్తూరు జిల్లా పలమనేరు అడవి ప్రాంతంలో కుంకీ ఏనుగులు గస్తీ కాశాయి. 8 అడవి ఏనుగుల గుంపు మొగిలి , దేవరకొండ, టేకుమంద, ముసలిమడుగు అటవీ ప్రాంతాల్లో తిరుగుతున్నట్లు సమాచారం రావడంతో కష్ణ, జయంత్, వినాయక్ అనే కుంకీలను శిక్షకులు ఆ వైపు తీసుకెళ్లారు. పంటలవైపు రాకుండా అడవి ఏనుగులను కుంకీ ఏనుగులు దారి మళ్లించాయి. అడవి నుంచి వచ్చిన గుంపులో ఓ గున్న ఏనుగు ఉండటంతో వాటిని మళ్లించడం కాస్త కష్టమైందని పలమనేరు ఎఫ్ఆర్ఓ నారాయణ, పలమనేరు డిసిఎఫ్ఓ వేణుగోపాల్ తెలిపారు.

'సివిల్'...విఆర్'ఎస్'..!

టిటిడి ఇంజినీర్లకు పని ఒత్తిడి

సంబంధం లేని శాఖలకూ పర్యవేక్షణ

విముఖత చూపుతున్నా పట్టని వైనం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుమల తిరుపతి దేవస్థానానికి ఇంజనీర్లే కీలకం. నిర్మాణ పనులకు వారే దిక్కు. కీలకమైన విభాగాలు నిర్వహణ వారిదే బాధ్యత. దీంతో వారిపై పని ఒత్తిడి తీవ్రంగా పెరుగుతోంది. ఒక పక్క ఉన్నతాధికారుల చివాట్లు.. మరోపక్క తీవ్రమైన పని ఒత్తిడి. దీని నుంచి బయటపడేందుకు ఇటీవల ఇంజనీర్లు విఆర్ఎస్ (వాలంటరీ రిటైర్డుమెంట్ సర్వీసు) బాట పడుతుండడం గమనార్హం.

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం. తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు దేశ విదేశాల నుంచి నిత్యం లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. వీరితో పాటు విఐపిలు, వివిఐపిలు తాకిడీ అధికంగానే ఉంటుంది. పరిపాలన విభాగంలోని ద్వితీయ శ్రేణి అధికారుల నుంచి కింద స్థాయి సిబ్బంది వరకు ప్రముఖులకు ప్రోటోకాల్ డ్యూటీలు చేసేందుకే సమయం చాలనంతగా ఉంటుంది వారి తాకిడి. స్వయంప్రతిపత్తిగల ఈ సంస్థకు అన్ని విభాగాలు ఉన్నాయి. అధికబాగం ఇన్‌చార్జీల పాలనలోనే సాగుతోంది. టిటిడిలో కొత్త ఉద్యోగాల నియామకం దశాబ్ధంపైగా జరగలేదు. అన్ని విభాగాల్లో ఖాళీలు దర్శనమిస్తున్నాయి. చాలా వాటికి విబాగాధిపతులే గగనమై పోతున్నారు. అధిక విభాగాలకు ఇంజనీర్లే పర్యవేక్షకులుగా అదనపు బాధ్యతలు నిర్వహించాల్సిన దుస్థితి. సాధారణంగా సివిల్ ఇంజనీర్లు భవనాలు, రహదారుల నిర్మాణ బాధ్యతలను నిర్వహిస్తుంటారు. వారికి తోడుగా ఎలక్ట్రికల్ ఇంజనీర్లు ఉంటారు. ఎలక్ట్రికల్, సివిల్ విభాగాలను కలిపి చీఫ్ ఇంజనీరు పర్యవేక్షిస్తుంటాడు. ఈ విభాగాల్లో ఉన్న అధికారులు, సిబ్బంది అధికబాగం ఉద్యోగ విరమణ పొందారు. కొత్త వాళ్లు లేకపోవడంతో ఉన్న వారితోనే ఎలాగోలా సరిపెట్టుకుంటున్నారు. దీని వల్ల పని ఒత్తిడి సైతం అధికమైంది. పైగా ఇప్పుడు వీరికి ఇతరత్రా విభాగాల పర్యవేక్షణ బాధ్యతనూ అప్పగించడం శోచనీయం.

అదనపు శాఖల పర్యవేక్షణ సాధ్యమేనా..?

ఎఫ్ఎంఎస్, జ్యూవలరీ, మార్కెటింగ్ శాఖల పర్యవేక్షణ కూడా సివిల్ ఇంజనీర్లకే అప్పగించారు. వాస్తవానికి ఎఫ్ఎంఎస్ అనేది 2012 వరకు హెల్త్ విభాగమే పర్యవేక్షించేది. దీనికి డిప్యూటీ ఈవో స్థాయి అధికారి ప్రత్యేకంగా పర్యవేక్షించేవారు. జ్యూవలరీ శాఖ వాస్తవానికి దీన్ని మెటల్ ఇంజనీర్లు పర్యవేక్షించాలి. వారికైతే ఆభవరణాలు వ్యవహారం క్షుణ్ణంగా అవగాహన ఉంటుంది. మార్కెటింగ్ శాఖ, ఇది హోటల్‌మేనేజ్‌మెంట్ కోర్సులు చేసిన వారు పర్యవేక్షణ చేయాల్సి ఉంది. కానీ ఇలాంటి శాఖలను కూడా సివిల్ ఇంజనీర్లకు అప్పగించేయడం దారుణం. నిర్మాణాపనులే తమకు అధిక బారాన్ని ఇస్తున్నాయని, పైగా టటిడి పరిధిలో ఎక్కడో ఒక దగ్గర దేశ వాప్తంగా పలు ఆలయాల్లో ప్రతి నెలా ఏదో ఒక ఉత్సవం జరుగుతూనే ఉంటుంది. వాటిని తప్పని సరిగా పరివేక్షించాల్సి ఉంటుంది. ఉన్న అరాకొర సిబ్బందితో నిర్మాణ పనులు చేసేందుకు పని ఒత్తిడితో ఇంజనీరింగ్ శాఖ అవస్థలు పడుతుంటే తగదునమ్మా అంటూ వీరి మెడకు అదనపు శాఖలు కట్టబెట్టి, మీరే పర్యవేక్షించాలంటూ హుకుం జారీ చేయడం బాధాకరం. తమ శాఖకు ఏ మాత్రం సంబంధం లేని శాఖలను పర్యవేక్షించాలని యాజమాన్యం ఆదేశించడంతో ఇంజనీర్లు దిక్కుతోచనీ స్థితిలో ఉంటున్నారు. జ్యూవలరీ శాఖ కేటాయింపుపై ఓ అధికారి దీన్ని పర్యవేక్షణ మాకు సాధ్యం కాదు, అంటూ ఉన్నతధికారులకు విన్నవించినా... చేసి తీరాల్సిందే అనేలా వారి వ్యవహారశైలి ఉండడం గమనార్హం.

విఆర్ఎస్‌కు మొగ్గు..!

ఉన్నదానిక సమయం చాలడం లేదు బాబో అంటుంటే అదనపు శాఖలు కేటాయింపు సివిల్ ఇంజనీరింగ్ శాఖకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఇప్పటికే ఇంజనీరింగ్ శాఖలో అధికారులు, సిబ్బంది కొరత ఉన్నా..భర్తీకి నోచుకోలేదు. పైగా అదనపు పర్యవేక్షణ ఒకటి. ఇంజనీరింగ్ శాఖలో ఉన్నవారిలో అధికబాగం మరో ఏడాది... ఏడాదిన్నరలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. విధినిర్వహణ చివరి సమయంలో ఆరోగ్యాన్ని పణంగా పెట్టి, సంబంధంలేని శాఖలను నిర్వహించడం సరైనది కాదని భావిస్తూ విఆర్ఎస్‌కు అధిక బాగం మొగ్గు చూపుతుండడం గమనార్హం. ఇప్పటికే వివిద సెక్షన్లలో ముగ్గురు విఆర్ఎస్ తీసుకోగా మరో ఐదుగురు విఆర్ఎస్‌కు అంగీకరించాలని లేఖలు పెట్టినట్లు సమాచారం. టిటిడి యాజమాన్యం కిందస్తాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు ఉన్న పని ఒత్తిడిని గమనించి, సీనియర్ల అనుభవాలను ఉపయోగించుకుని, జూనియర్ల సంస్థకు అవసరాలకు తగ్గట్టు నిక్కచ్చిగా పని చేసేందుకు ఉపయోగపడేలా వెంటనే ఖాళీలను భర్తీ చేసి, కొత్త నియామకాల ద్వారా పలు శాఖలను నింపకపోతే టిటిడి నిర్వహణ కష్టతరంగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ దిశగా చర్యలు తీసుకుని, అధికారులు, సిబ్బందిపై పని ఒత్తిడి తగ్గించే చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం..!

తల్లిపాలు అమృతం : స్విమ్స్ డైరెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

తల్లిపాలు అమృతంలా పనిచేస్తుందని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ తెలిపారు. శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా స్విమ్స్ పీడియాట్రిక్స్ గైనకాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి హాస్పిటల్ పీడియాట్రిక్స్ ఓ . పి విభాగం మొదటి అంతస్తు నందు తల్లిపాల వారోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్స్ లో ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం పరిపాటిగా వస్తుందని పేర్కొన్నారు. తల్లులు వీలైనంత తొందరగా పుట్టిన పిల్లలకు తమ పాలను పట్టించడం ద్వారా, అటు పిల్లలకు ఇటు తల్లులకు ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు. తల్లిపాలు ద్వారానే పోషకాలు సమృద్ధిగా అందుతాయని తల్లిపాలు బిడ్డకి అమృతంలా పనిచేస్తాయని తెలిపారు. చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ పునీత్ మాట్లాడుతూ ప్రస్తుతం తల్లులకు తల్లిపాలు ఇవ్వాలని అవగాహన మాత్రమే సరిపోదని, వారు తల్లిపాలు ఇవ్వటానికి సహకారంగా మన వ్యవస్థలు, వారు పని చేసే చోట వాటికి సహకారంగా ఉండేటట్లు సెలవులు ఇవ్వాలని పిలుపునిచ్చారు. గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్. ప్రవళిక సుధారాణి పాల్గొన్నారు.

- గూడూరు టౌన్‌లో.. బిడ్డ పుట్టిన గంటలోపు తాగే తల్లిపాలు టీకా లాంటిదని, వ్యాధినిరోధక శక్తిని పెంచుతుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.శివజ్యోతి అన్నారు. సోమవారం చెన్నూరు సెక్టార్ గిరిజన కాలనీలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏ కళ్యాణి, జయలక్ష్మి పాల్గొన్నారు.

క్లాస్‌మేట్స్...కానిస్టేబుల్స్...!

ఒకే గ్రామం నుంచి ఎంపిక

ప్రజాశక్తి - ఏర్పేడు

ఏర్పేడు మండలం మన్న సముద్రం గ్రామం నుంచి ఇద్దరు యువకులు కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. జి. గురవయ్య(45), సి. చంద్రసాయి(49) లు ఇద్దరూ కష్టపడి చదివి కానిస్టేబుళ్లుగా ఎంపిక కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదవ తరగతి 2011 బ్యాచ్ కు చెందిన ఇద్దరూ ఒకప్పుడు క్లాస్మేట్స్. రెండు కుటుంబాలూ కూలి జీవనంతో సాగించే నేపథ్యం. కానిస్టేబుల్ పరీక్షల్లో ఎంపికై ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. గురవయ్య సోదరుడు జి శివచంద్ర అదే కుటుంబం నుంచి ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా మండల కేంద్రమైన ఏర్పేడు లో విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సత్యవేడు కు బదిలీ పై వెళ్లారు. మన్నసముద్రం గ్రామంలో కానిస్టేబుల్ గా ఎంపికైన ఇద్దరు యువకులు జి. గురవయ్య, సి. చంద్ర సాయిలకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

మహిళలకు విద్య కల్పించడమే వివేకానందుని లక్ష్యం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

స్వామి వివేకానంద 39 ఏళ్లే జీవించినా, కొన్ని తరాలకు సరిపడా స్ఫూర్తిని నింపారని కర్నాటక అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఎస్డీయూ వైస్‌ఛాన్సలర్, స్విమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ బి.వెంగమ్మ అన్నారు. రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవంలో రెండో రోజు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలకు విద్య కల్పించడమే వివేకానందుని లక్ష్యమని అన్నారు. మహిళలు ఆత్మ విశ్వాసం కలిగి ఉండాలన్నారు. మహిళల జీవన విధానం సమతుల్యంగా సాగాలంటే ఆత్మవిశ్వాసం అవసరమని అన్నారు. ఆత్మనిర్భరం ఉంటే ఆత్మ విశ్వాసం సాధ్యమవుతుందన్నారు. మనస్సును పాజిటివ్ ఆలోచనలకు అలవాటు చేసుకుని, తగిన లక్ష్యలను ఎంపిక చేసుకోవాలన్నారు. డాక్టర్ అబ్దుల్‌కలాం చెప్పినట్లు వైఫల్యాల నుంచే పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. గౌరవ అతిథి ఎస్వీ వేదిక్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందన్నారు. నెల్లూరు రామకష్ణ మిషన్ కార్యదర్శి హదానందజీ మహరాజ్, రుయా హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. నిర్మల, రామకష్ణ మిషన్ విజయవాడ సహాయ కార్యదర్శి శితికంఠానందజీ మహరాజ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానకి రామకష్ణ మిషన్ తిరుపతి కార్యదర్శి సుకతానందజీ మహరాజ్ అధ్యక్షత వహించారు.

టిటిడికి ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళం

ప్రజాశక్తి -తిరుమల

విజయవాడకు చెందిన క్వాంటం ఎనర్జీ లిమిటెడ్ ఎండిలు శ్రీనివాస్, చక్రవర్తి సోమవారం రూ.1.05 లక్షల విలువైన ఒక బిజినెస్ ఎక్స్ పీ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను టిటిడికి విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట స్కూటర్‌కు పూజలు నిర్వహించి టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి స్కూటర్ తాళాలు అందించారు.

అంగన్వాడి వర్కర్లకు కొత్త ట్యాబ్‌లు ఇవ్వాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు పాత ట్యాబ్లను ఐసిడిఎస్ ఆఫీసుకు రిటర్న్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాతవి పనిచేయక, సిగ్నల్స్ సరిగా అందక అంగన్వాడి వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని, కొత్త ట్యాబ్‌లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ట్యాబ్‌ల రద్దుకు గత ప్రభుత్వంలో పోరాటాలు చేశామని కానీ ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి అంగన్వాడి వర్కర్లకు కొత్త ట్యాబ్లు, సెల్ ఫోన్లు ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు ముని కుమారి, విజయ కుమారి, రాధా, కృష్ణవేణి, గంగులమ్మ, జయంతి, లలిత, లక్ష్మి, ధనమ్మ, పద్మజ, దుర్గా, అరుణ, హైమావతి, ప్రమీల, అంబికా తదితరులు పాల్గొన్నారు.

ఆడికృత్తిక ఉత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం

గోడ పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాని

ప్రజాశక్తి రామచంద్రపురం (పాకాల): మండలంలోని ఊట్లవారిపల్లి సమీపంలో ఆనందగిరి(పాల్యం కొండ)పై వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సోమవారం 77వ ఆడికృతిక ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపునిచ్చారు. సోమవారం ఆలయ ఆవరణలో ఆడికృత్తిక ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఎమ్మెల్యే నాని ఆధ్వర్యంలో ఈవో యువరాణి పర్యవేక్షణలో జరిగింది. ఈ సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఉత్సవాల గోడ ప్రతికను ఎమ్మెల్యే, ఈవోలు

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాకాల జడ్పిటిసి నంగా పద్మజాబాబు రెడ్డి, దేవాదాయ శాఖ ఏసి రామకృష్ణారెడ్డి, తహశీల్దార్ సంతోష్ సాయి, పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్, డి.ఎల్.పి.ఓ సురేష్ నాయుడు, ఎంపీడీఓ శశిరేఖ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి ఫల సరుకులు వితరణ

ప్రజాశక్తి -యర్రావారిపాలెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయంలో అన్నదానానికి నెరబైలు పంచాయతీ, పులిబోనుపల్లి గ్రామానికి చెందిన వెంకటసిద్ధులు పది వేల రూపాయల విలువ చేసే వంట సరుకులు సోమవారం వితరణగా కార్యనిర్వహణాధికారి రవీంద్ర రాజు అందించారు.

రండి... టీ తాగుతూ మాట్లాడుకుందాం

- పుత్తూరులో నేడు ప్రభుత్వ ఉద్యోగుల చర్చా వేదిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం విజయవాడ అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ ఆదేశాలతో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి మార్గదర్శకత్వంలో, పుత్తూరు తాలుకా యూనిట్ ఆధ్వర్యంలో జరుగనుంది. పుత్తూరు, మునిసిపల్ కార్యాలయంలో జరగనున్న ఈ సమావేశంలో ఉద్యోగులు సమస్యలు, అభివృద్ధి అంశాలు తదితర విషయాలపై సౌహార్దపూర్వకంగా చర్చించేందుకు ఏర్పాటు చేశారు. పుత్తూరు తాలుకా ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సూచనలు అందించాలని సంఘం విజ్ఞప్తి చేసింది.

మా నాన్నకు నియోజకవర్గమే కుటుంబం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గాన్ని తన సొంత కుటుంబంగా భావించిన వ్యక్తి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని, అటువంటి వ్యక్తిని అక్రమ కేసుల్లో ఇరికించి కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యకు దిగిందని చంద్రగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ హరిత కాలనీలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలను సూపర్ సిక్స్ పథకాలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని పథకాలకు ప్రజలు తమ వ్యతిరేకతను ఆయన ముందుంచారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం సహాయ కార్యదర్శి చిలమంద మునిక్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షులు శివశంకర్‌రాజు, జిల్లాపార్టీ నాయకులు నారాయణరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రైలు నుండి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం(చంద్రగిరి): తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ముంగిలిపట్టు- పాకాల రైల్వే దారిలో గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారి పడి మృతి చెంది ఉండగా స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. పాకాల రైల్వే పోలీసులు మృత దేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాల మేరకు మృతుడి వయస్సు సుమారు 40-45 సంవత్సరాల మధ్య ఉంటుందన్నారు. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో రైలు నుండి పడి ఉంటాడని, అతని కుడిచెయ్యిపై దేవి అను పేరుతో పచ్చబొట్టు ఉందని తెలిపారు. నేంద్రగుంట-పాకాల ఆర్‌టిసి బస్సు టికెట్ జేబులో ఉందని తెలిపారు. ఎవరైనా గుర్తు పడితే రైల్వే ఎస్ఐ రత్నమాల సెల్ 94926 29311 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రెండో పట్టణ పరిధి, గాంధీనగర్ ప్రాంతంలో, వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన ఇంట్లో అక్రమంగా 65 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వవుంచి ఉన్నాడు. అందిన రహస్య సమాచారం మేరకు విజిలెన్స్ ఎస్ఐ రామకృష్ణనాయక్ అతని ఇంటిని తనిఖీ చేసి రేషన్ బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో వీఆర్వో వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

శేష వాహనంపై ద్రౌపదీ మాత

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు, శ్రీ ద్రౌపదీ దేవి సమేత శ్రీ ధర్మరాజు స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు శేష వాహనంపై ఊరేగారు. ఉదయం హరిజన సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు, సాయంత్రం హిడింభాసుదర బకాసుర వధ కార్యక్రమం వైభవంగా జరిగింది. రాత్రి 9 గంటలకు శేష వాహనంపై తిరుమాడ వీధుల్లో అమ్మవారి విహారం భక్తులను ఆకట్టుకుంది. ఉభయదారులుగా లేట్ విశ్వనాథ పల్లి కుమారులు వ్యవహరించారు. భక్తులు అమ్మవారి దర్శనం పొందారు.

మహిళా డిగ్రీ కళాశాలలో కార్యశాల ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల కామర్స్ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం, ఇంట్యూటివ్ డేటా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, హెడేరాతో కలిసి సంయుక్తంగా "హెడేరా హర్షగ్రాఫ్" కోర్సుపై 3 రోజుల ఆన్‌లైన్ కార్యశాల సోమవారం రోజు కళాశాల ప్రిన్సిపల్ డా టి.నారాయణమ్మ అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కోర్సు భవిష్యత్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినదిగా, భద్రమైన, సమర్థవంతమైన డీసెంట్రలైజ్డ్ అప్లికేషన్ల అవసరంపై వివరించారు. కామర్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగాధిపతి డా ఏ.మల్లీశ్వరి దేవి వెబ్3, బ్లాక్‌చెయిన్ భవిష్యత్ డిజిటల్ పర్యావరణాలను ఆకృతీకరించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, అరవింద్ వోరుగంటి, సునీల్ సుబ్రమణ్యం యాదవల్లి, రాఘవేంద్ర ప్రసాద్ ఆరిశెరి, అక్షయ్ రెడ్డి, బురగడ్డ సుష్మా, డా. డి. సాహితి, డి. రాధికా, పి. శ్రీలత, కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రచందనం వాహనంతోసహా స్మగ్లర్ అరెస్ట్

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: భాకరాపేట అటవీ శాఖ రేంజ్ క్షేత్ర అధికారి ఎన్. వెంకటరమణకు అందిన రహస్య సమాచారం మేరకు ఆదివారం రాత్రి అక్రమంగా ఎర్రచందనం రవాణా చేస్తున్నారని కాపు కాయడం జరిగిందని తెలిపారు. తలకోన నార్త్ బీట్ వలసపల్లి గ్రామ సమీపంలో రోడ్డు మార్గాన వేగంగా వచ్చిన కారును వెంబడించడంతో బోడెవాండ్లపల్లి సమీపంలో గల ఆరెటమ్మ గుడి దగ్గర నిందితులు కారును వదిలి పారిపోతుండగా సిబ్బంది చుట్టుముట్టి కారుతో సహా స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కారును పరిశీలించి తొమ్మిది ఎర్రచందనం కొయ్యలను స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడు రాష్ట్రం కల్లిపారై గ్రామానికి చెందిన ప్రకాష్ శక్తివెల్, అనే స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ ఎర్రచందనం కొయ్యల విలువ రూ.11 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పారిపోయిన స్మగ్లర్ల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడిలో ఎఫ్ఎస్ఓ, మునిస్వామి నాయక్,ఎఫ్ బి ఓ లు,రాజేష్ కుమార్, ప్రదీప్ చాంద్, లక్ష్మీప్రసాద్,మరియు డ్రైవర్ శంకర్ ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

ఆపో్క షోరూమ్‌లో చోరీ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి ఆపో్క షోరూమ్‌లో ఆదివారం తెల్లవారుఝామున చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నిత్యం రద్దీగా ఉండే తిరుపతి గాంధీ రోడ్‌లోని ఆపో్క షోరూమ్‌లో ఆదివారం తెల్లవారుఝామున కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి, గొడుగు అడ్డం పెట్టుకొని, కట్టర్‌తో షోరూము తాళాలు బద్దలు కొట్టారు. షాపు కౌంటర్‌లో ఉన్న 43 వేల రూపాయలు, క్యాష్ బాక్స్‌తో ఉడాయించారు. ఈ దృశ్యాలు సీసీ పుటేజ్‌లో రికార్డు అయ్యాయి. అనుమానితులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఆపో్క యజమాని ఫిర్యాదుతో వెస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE 1st Addl. JUNIOR CIVIL JUDGE TIRUPATI
O.E.P.No.118/2024, O.S.No.579/2023

G.Sujatha ...D.Hr

V/s

1) N.Anumayamma (J.Dr. No.1)
2) N. Manjula (J.Dr. No.2)
3) N.Vimala (J.Dr. No.3)

Notice to J.Dr No.1 U/o 21 Rule 46(a)

J.Dr. No.1: N. Anumayamma, W/o Late N.Krishna Reddy, C/o N.Prasad Reddy, D.No. 4-33B, Perumallapalli (Village & Post) Near Vikas College Tirupati

Where as D.Hr filed in above case to this Court U/o 21 Rule 46 (a) and the same is posted to 20.08.2025. Please be Present on 20.08.2025 at 10.30 AM Before the above said court either in person or through your Advocate. Failling which in your absence the matter will be decided as Exparte.

By Order of the Court
UGRANAM SEKHAR BABU
KAMATAM KIRAN KUMAR REDDY
ADVOCATE TIRUPATI.
Cell: 9885093782

వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.273/2024

బియ్యపు సునీల్‌కుమార్‌రెడ్డి
అలియాస్ బి.సునీల్‌కమార్‌రెడ్డి ...వాది

-VS-

గుత్తికొండ లలితబాబు ...ప్రతివాది

To.
గుత్తికొండ లలితబాబు, తండ్రి రామానాయుడు
గుత్తికొండవారిపల్లి(జి.కె.పల్లి) గ్రామం, వెంకటగిరి మండలం, తిరుపతిజిల్లా.

దావా నోటీసు

పై కోర్టులో వాదికి రావాల్సిన ప్రొనోట్ బాకీ వసూలు నిమిత్తం నీపై దావా వేసివున్నారు. పై దావా మీ హాజరు నిమిత్తం తేది.29.08.2025న వాయిదా వేయబడి వున్నది. ఆ దినము మీరు ఉదయం గం॥10.30ని॥ల నుండి పై కోర్టులో మీరుగాని, మీ తరుపున వకీలుగాని హాజరై ఆక్షేపణలున్న తెలుపవలసనది లేని యెడల దావా మీ పరోక్షములో తీర్మానం చేయబడును.

ఇట్లు
గున్నేరి హరనాథ్‌రెడ్డి
వాది తరుపు న్యాయవాది
వెంకటగిరి-9440726775

यूनियन बैंक ऑफ इंडिया **Union Bank of India**
भारत सरकार का उपक्रम A Goverment of India Undertaking

ఎస్.వి.మెడికల్ కాలేజ్ శాఖ(05201), 5-6-21,ఎస్.వి.మెడికల్ కాలేజ్, తిరుపతి, తిరుపతి జిల్లా - 517507, ఫోన్ : 0877-2247925

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002 లోని రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002(చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్.వి.మెడికల్ కాలేజ్ శాఖ(05201), 5-6-21, ఎస్.వి.మెడికల్ కాలేజ్, తిరుపతి, తిరుపతి జిల్లా** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **08.05.2025** తేది గల డిమాండ్ నోటీసు జారీ చేయబడిన **రుణగ్రహీతలు శ్రీ కె.చంద్ర తండ్రి లేట్ కె.శ్రీనివాసులు మరియు శ్రీ కె.చంద్రకళ భర్త కె.చంద్ర మరియు కో-ఆబ్లిగెంట్(లు)/ గ్యారంటారు(లు) శ్రీ పి.భాస్కర్ తండ్రి లేట్ పి.రోశయ్య గార్లను** సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో నోటీసులో తెలిపిన మొత్తం **తేది:30.04.2025 నాటికి రూ.54,78,020.96 (యాభై నాలుగు లక్షల డెబ్భై ఎనిమిది వేల ఇరవై రూపాయల తొంభై ఆరు పైసలు మాత్రమే)** లను + దానిపై తదుపరి వడ్డీ మరియు వ్యయాలను తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **01.08.2025 తేదీన** స్వాధీన పరచుకున్నారని రుణగ్రహీతకు/ గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా బకాయి మొత్తం **తేది: 30.06.2025** నాటికి **రూ.55,70,951.78పై (యాభై ఐదు లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల యాభై ఒక్క రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ మరియు ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించుటకు లోబడి వుంటాయని ముఖ్యంగా రుణగ్రహీతను/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8లోని నిబంధనల ప్రకారం రుణగ్రహీతకు తమ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను పొందుటకు సమయం కేటాయించడ మైనదని తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

తిరుపతి జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి మున్సిపాలిటీ, నెం.29 తిరుపతి గ్రామలెక్కదాఖలా వార్డునెం.6, ఎన్.జి.ఓ కాలనీ రెసిడెన్షియల్ ఏరియా, టి.ఎస్.నెం.14/4 లో ప్లాటు నెం.297 లోని డి.నెం.6-8-1197 గల నివాసయోగ్యమైన భూమి మరియు బిల్డింగ్‌యొక్క విస్తీర్ణం 1340 చ.అ. శ్రీ కె.చంద్ర పేరున వున్నది. హద్దులు: తూర్పు: కె.మహాలక్ష్మమ్మ ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.298 లోని బి.ఆర్.శ్రీనివాసన్ యొక్క డి.నెం.6-8-1198

ప్రదేశం: తిరుపతి
తేది : 01.08.2025

సం॥చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

పుట్టిన బిడ్డకు ముర్రు పాలు శ్రేష్ఠం

ప్రజాశక్తి-పలమనేరు రూరల్ (గంగవరం): పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాగిస్తే శ్రేష్ఠంగా, ఆరోగ్యకరంగా ఉంటుందని ఐసిడిఎస్ సూపరువైజరు మాధవి లత తెలిపారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల్లో ఆనవాయితీగా గర్భిణులకు అవగాహన కోసం నిర్వహిస్తున్న తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా సోమవారం పలమనేరు రూరల్ మండలం మొరం పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాధవి లత మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రారంభం నుండి ఆరు నెలల వరకు పాలు తాగించాలని అలా చేయడంతో బిడ్డ శారీరకంగా, ఆరోగ్యకరంగా మేధస్సు తిరిగి జ్ఞానోదయం కలుగుతుందన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడుకోవచ్చన్నారు. అనంతరం వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి అనూష, ఎమ్మెస్ కె నవనీత, అంగన్‌వాడీ టీచర్ రెడ్డమ్మ, రేవతి, నిర్మల, జ్యోతి అమ్మ, కాంతమ్మ, పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం : ఎస్ఆర్ పురం మండలంలోని ఆరి మాకులపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాన్ని అంగన్‌వాడీ కార్యకర్త పద్మ ఆధ్వర్యంలో కార్వేటి నగరం ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ శోభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో బిడ్డలకు పోషక విలువలు విటమిన్లు అధికంగా ఉంటాయని తల్లిపాలు విశిష్టత ను పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ విఆశ గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న మాలమహానాడు నాయకులు

దళిత రైతు భూ సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-చౌడేపల్లి: దళిత రైతు భూ సమస్యను రెవెన్యూ అధికారులు సత్వరమే పరిష్కరించాలని కోరుతూ మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు యమలా సుదర్శన్ ప్రసంగిస్తూ చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ అప్పినేపల్లికి చెందిన చిన్న రెడ్డప్పకు దిగువపల్లి రెవెన్యూ పైకి సర్వేనెంబర్ 322/5లో ఒక ఎకరా 36 సెంట్లు భూమిని 1980లో డికెటి పట్టాను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆనాటి నుంచి భూమిని రైతు సాగు చేసుకుంటున్నాడని ఖాతా నెంబర్ 517తో పాసుపుస్తకం సైతం ఉందన్నారు. గత 25 సంవత్సరాల క్రితం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 70 మామిడి చెట్లు సైతం పెట్టుకుని ఫలసాయాన్ని విక్రయించుకుంటూ రైతు జీవిస్తున్నాడన్నారు. అయితే కొంత కాలంగా మామిడిలోనూ నష్టాలు చూసిన దళిత రైతు చిన్న రెడ్డప్ప పొట్ట కూటికోసం కర్ణాటక రాష్ట్రానికి కూలీకోసం వెళ్లారన్నారు. అయితే కొందరు భూస్వాములు రైతు పొలం పై కన్నేసి ఆక్రమించుకున్నారని తెలుసుకున్న రైతు పొలంలోకి వెళ్లేందుకు ప్రవేశించగా అడ్డుకుంటున్నారన్నారు. రైతు చిన్న రెడ్డప్ప వ్యవసాయ పొలాన్ని దురాక్రమణ చేసుకొని కులం పేరుతో దూషించిన కంచెం గంగప్ప కంచం గంగమల్లులపై చట్టపరమైన చర్యలు తీసుకొని భూ కబ్జా నుంచి రక్షించాలని నిరసన తెలిపారు. ఈ మేరకు మాల మహానాడు ఆధ్వర్యంలో తహశీల్దారుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు యమల చంద్రయ్య, గుండా మనోహర్, హరి, శేఖర, చౌడేపల్లి మాల మహానాడు అధ్యక్షుడు కొత్తపల్లి మనీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృపామని ఉపాధ్యక్షులు రెడ్డి, జనరల్ సెక్రెటరీ సురేష్ మనీ, గుట్ట రెడ్డి, రమణ పాల్గొన్నారు.

చిన్నారిపై వృద్ధుడు అత్యాచార యత్నం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: సర్విరెడ్డిపల్లి దళితవాడలో ఆదివారం సాయంత్రం 3ఏళ్ల చిన్నారిపై వృద్ధుడు అత్యాచారం యత్నం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. సీఐ శ్రీనివాసంతి కథనం మేరకు...వేపంజేరి పంచాయతీ సర్విరెడ్డిపల్లె దళిత వాడకి చెందిన జంబయ్య కుమారుడు వాసయ్య (56) ఆ దళిత వాడలోని ఓ మూడేళ్ల చిన్నారిని చెరుకుతోట పొలాలలో తీసుకెళ్లి అల్యాచార యత్నానికి పాల్పడ్డాడని బాధిత చిన్నారి తల్లి పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చిన్నారిని వైద్య పరీక్షల కోసం ప్రభుత్వాసుపత్రికి పంపినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితుడిని వెంటనే పట్టుకుంటామని సీఐ పేర్కొన్నారు.

పనిచేయని మొబైల్స్‌ను అప్పగించి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

పనిచేయని మొబైల్స్ ఐసిడిఎస్‌కు అప్పగింత

ప్రజాశక్తి -పలమనేరు: పలమనేరు ఐసిడిఎస్ ఆఫీస్‌లో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు మూడు సంఘాలు సిఐటియు, ఐఎఫ్‌టియు, ఏఐటీయూసీ అనుబంధ అంగన్‌వాడీ సంఘాలు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు తమకు డిపార్టుమెంటు ఇచ్చిన పనిచేయని మొబైల్స్‌ను ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ చంద్ర రెడ్డికి సోమవారం అప్పగించారు. ' కాలం చెల్లిన ఫోన్లు మాకొద్దు .. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని.. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.. మినీ సెంటర్‌ను మెయిన్ గా చేస్తూ జీవో వెంటనే ఇవ్వాలని, అంగన్‌వాడీ సంఘాలను వెంటనే చర్చలకు ఆహ్వానించాలని కోరారు. ఏపీ ప్రగతి శీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు అనుబంధం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఆర్ జ్యోతి , సిఐటి యు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్తా మాట్లాడారు. మూడు సంఘాలకు సంబం ధిం చిన అంగన్‌వాడీ వర్కర్లు మొబైల్స్ ఆఫీసులో అప్పగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నుండి పద్మ, అనసూయ, భారతి అంగన్‌వాడీ వర్కర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, మినీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి: తహశీల్దారు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ప్రజా ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలని తహశీల్దారు లోకనాథ పిల్లై మండల అధికారులను ఆదేశించారు. ఎస్ఆర్ పురం తహశీల్దారు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా సమస్యల అర్జీలపై తహశీల్దారు రెవెన్యూ సిబ్బందికి, సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్టిఐ యాక్ట్ 1, పొజిషన్ సర్టిఫికెట్ 1 బర్త్ సర్టిఫికెట్ 1 , డెత్ సర్టిఫికెట్ 1, ముటేషన్ 1 రేషన్ కార్డ్ 1 , అడంగల్, వన్ బి రెండు , తల్లికి వందనం 1 అర్జీ వచ్చిందన్నారు. ఆధార్ అప్‌డేట్స్ 1, దారి సమస్యలపై ఒకటి అర్జీలతో కలిసి మొత్తం 14 అర్జీలు స్పందన కార్యక్రమానికి వచ్చాయని తహశీల్దారు పేర్కొన్నారు. అందులో 4 సమస్యలు అక్కడిక్కడే పరిష్కారం కాగా మిగిలినవి దశలవారీగా పరిష్కారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భాషోత్సవ జాతీయ సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న జాతీయ సదస్సులో భాగంగా సదస్సు ప్రారంభ కార్యక్రమం విశ్వవిద్యాలయ చెలికాని అన్నారావు సభాభవనంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయంలో నిర్మించిన స్వామి నారాయణ అక్షర పురుషోత్తం మండపం నుంచి చెలికాని అన్నారావు సభాభవనం వరకు ముఖ్య అతిథులు విశ్వవిద్యాలయ అధికారులు, ఉప కులపతి శోభాయాత్ర నిర్వహించి అక్షర పురుషోత్తమ దర్శన వైభవాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కంచి కామకోటి పీఠాధితులు శంకర విజయేంద్రసరస్వతి స్వామి ఆన్లైన్ మాధ్యమంలో అనుగ్రహం భాషణం చేశారు. ముఖ్య అతిథులు యుజిసి వైస్ చైర్పర్సన్, ఐసిపిఆర్ అధ్యక్షులు ప్రొఫెసర్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ్ మాట్లాడుతూ ప్రస్థాన త్రయభాష్యం సామాజిక ఔన్నత్యానికి అవసరమని, ప్రస్థాన త్రయ భాష్య గొప్పతనాన్ని తెలిపారు. ఐసిపిఆర్ మెంబర్ ప్రొఫెసర్ సచ్చిదానంద మిశ్ర మాట్లాడుతూ సంస్కృత భాషలో, ఇతర భాషల్లో ప్రస్థాన త్రయం ఔన్నత్యాన్ని వివరించారు. రాష్ట్రపతి సన్మానితులు రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం పూర్వ ఉప కులపతులు ఆచార్య హరేకృష్ణ శథపతి మాట్లాడుతూ ప్రస్థాన త్రయం ద్వారా మానవ జీవన విధానం ఒక ఉత్కృష్టమైన స్థితిలో ముందుకు వెళుతుందని అన్నారు. శ్రీలాల్ బహుదూర్ శాస్త్రి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ వైస్-ఛాన్సలర్ ప్రొ.మురళీ మనోహర్ పాఠక్ విచ్చేసి ప్రస్థాన త్రయభాష్యం క్రియాన్వయనం ఆధునిక సమాజంలో ఏ విధంగా ఉండాలి అనే అంశంపై వివరించారు. సభాధ్యక్షులు వర్సిటీవిసి ఆచార్య జిఎస్సార్ కృష్ణమూర్తి, కోఆర్డినేటర్ ఉత్కల పీఠం డైరెక్టర్ డాక్టరు జ్ఞానరంజన పండ, ఉత్కలపీఠం అడ్వైజర్ సాహిత్య విభాగాచార్యులు ప్రొ.జి.శంకర్ నారాయణ పాల్గొన్నారు.

నివాళర్పిస్తున్న వైసిపి అధ్యక్షుడు నాగభూషణ్

మాజీ సర్పంచ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-చౌడేపల్లి: మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డికి వైసిపి ఆధ్వర్యంలో సోమవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల వైసిపి అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ గోపాల్ రెడ్డి సర్పంచ్ గా చింతమాకులపల్లి గ్రామ పంచాయతీ కి అనేక సేవలు చేశారని గుర్తు చేశారు. ఆయన మృతి పంచాయతీ ప్రజలతో పాటు పార్టీకి తీరని లోటు అన్నారు. అనంతరం గోపాల్ రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్, సాదిక్ బాషా, వైసిపి మండల ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ, శంకర పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న రిటైర్డు టీచరు సరోజమ్మ

ఆలయ గోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు కప్పల వీరాస్వామి వీధికి చెందిన ఓ ఎల్ఎల్ యుపి పాఠశాల రిటైర్డ్ టీచర్ సరోజమ్మ పలమనేరు ఈశ్వరుని ఆలయ రాజ గోపురం నిర్మాణానికి లక్ష విరాళం సోమవారం అందించారు. ఈ విరాళం తన భర్త ఎస్సార్ సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. లక్ష రూపాయలు నగదును ఎండోమెంట్ అధికారులు కమలాకర్ కు భాస్కర్ రెడ్డికి అందించామని దానికి తగిన రసీదును ఎండోమెంట్ అధికారులు ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు, గుడి తాత్కాలిక కమిటీ మెంబర్సు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు పరిశీలన

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎస్ఆర్ పురం మండలం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పరిశ్రమల నిర్మాణానికి సంబంధించిన ప్రదేశంలో రూట్ మ్యాప్ కోసం మౌలిక వసతులను ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫోస్ట్రక్చర్ కార్పొరేషన్ జోనల్ మేనేజర్ సుబ్బారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని ఎస్ఆర్ పురం మండలంలో పరిశ్రమ నిర్మాణానికి సుమారు 900 ఎకరాలలో మౌలిక వసతులు ఎలా ఉన్నాయని పరిశీలించి ఎస్ఆర్ పురం రెవెన్యూ అధికారి లోకనాథ పిల్లై ను అడిగి రెవెన్యూ కు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్వేర్ సురేష్ మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు బాలాజీ నాయుడు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సమయ పాలన ఏదీ?

- రైతు సేవా కేంద్రంలో ఉదయం 11గంటలు అవుతున్నా కానరాని సిబ్బంది
- నిరాశతో వెనుతిరిగిన రైతులు

ప్రజాశక్తి- పలమనేరు రూరల్ (గంగవరం): పలమనేరు రూరల్ మండలం లోని పెంగరగుంట గ్రామ పంచాయతీ సచివాలయంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది సోమవారం ఉదయం 11 గంటలు కావస్తున్నా ఒక్కరూ రాలేదని, దీంతో ఫిర్యాదులు అందించేందుకు వచ్చిన రైతులు నిరాశతో వెను తిరిగారు. అక్కడికి వచ్చిన పెంగరగుంట సర్పంచ్ భువనేశ్వరి, జిల్లా రైతు నాయకులు ఉమాపతి నాయుడు, ఇందిరానగర్ కాలనీకి చెందిన నాగరాజ, పురుషోత్తం నాయుడు, తదితరులు రైతు సేవా కేంద్రంలో ఉదయం 10 గంట లకు వచ్చి 11 గంటలకుపైన కావస్తున్నా ఏ ఒక్క సిబ్బంది రాకపోవడంతో మండల ఎంపిడివోకు ఫోన్ ద్వారా చెప్పడంతో ఇప్పుడే అందరూ కొత్తగా వచ్చారని వాళ్లు సర్వేకి వెళ్లి ఉంటారని నేను చెబుతాను' అని సమాధానం ఇచ్చారు. కానీ 11.30 గంటలు పైన కావస్తున్నా రైతు సేవా కేంద్రంలోని సిబ్బంది రాక పోవడంతో సిబ్బందిపై చర్యలు తీసుకోకపోతే ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని హెచ్చరించారు.

సచివాలయ సిబ్బంది రాక కోసం ఎదురుచూస్తున్న గ్రామస్తులు

లడ్డూ పోటును తనిఖీ చేస్తున్న ఈవో పెంచల కిషోర్

లడ్డూ పోటు తనిఖీ

ప్రజాశక్తి-ఐరాల: శ్రీ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణధికారి పెంచల కిషోర్ దేవస్థానం లడ్డూ పోటును సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. లడ్డూ ప్రసాదం పోటు తయారీ పద్ధతిపై ఆరా తీశారు. భక్తులకు రుచికమైన, పరిశుభ్రతతో ప్రసాదాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సాగర్ బాబు, ఏఈఓలు రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, ప్రసాద్, పాల్గొన్నారు.

ప్రభుత్వాలు ఎన్నికల హామీలు విస్మరించాయి..

ప్రజాశక్తి -పుంగనూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, సహాయ కార్యదర్శి డాక్టర్ టి జనార్ధన్‌లు పేర్కొన్నారు. సోమవారం పుంగనూరు భగత్ సింగ్ కాలనీలో ఆ పార్టీ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలు విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు, ప్రతి వ్యక్తి అకౌంట్లో 15 లక్షలు వేయడం, రైతు ఆదాయం రెట్టింపు చేయడం వంటి బూటకపు విధానాలతో నేడు ప్రజా వ్యతిరేకత పెరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సూపర్‌సిక్స్ పథకాలను విస్మరిస్తోందని, విద్యుత్ ఛార్జీలు పెంచడం, అవినీతి కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 9, 10 తేదీలలో నగరిలో జరిగే సిపిఐ 24 మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మిడ్ డే మీల్స్ రాష్ట్ర డిప్యూటీ కార్యదర్శి ఎస్ కవిత, రామ్మూర్తి, మున్నా, పివి రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదులు స్వీకరిస్తున్న తహశీల్దారు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్: తహశీల్దారు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జె ఆర్‌అని తహశీల్దారు బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవా రం తహశీల్దారు కార్యాల యంలో పలు సమస్యతో ప్రజలు వినతి పత్రాలు సమర్పించారని వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించి స్థానికం వీఆర్వోలను సచివాలయ సర్వర్లతో ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తగిన ఏర్పాట్లు చేసి ప్రజలకు మేలు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి కళ్యాణి బాబు, వీఆర్‌వోలు హేమచంద్ర, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

రైతులకు పండ్ల మొక్కల పంపిణీ

ప్రజాశక్తి -శాంతిపురం: వ్యవసాయ అడవుల పెంపకంలో భాగంగా మండల పరిధిలో పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి కలిగిన రైతులకు సోమవారం కర్ణాటక రాష్ట్రం ములభాగల్‌కు చెందిన ప్రకృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా పండ్ల మొక్కలను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. మండలంలోని వరదేపల్లి వద్ద ఇరుకులమ్మ దేవాలయ ప్రాంగణంలో హార్టి కల్చర్ రైతులకు ప్రకృతి సంస్థ అవగాహన సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి నారాయణప్ప మాట్లాడుతూ కర్ణాటకలో సేవలు అందిస్తున్న ప్రకృతి స్వచ్ఛంద సంస్థ ఇన్ఫోసిస్, సే ట్రీస్ సంస్థల సౌజన్యంతో పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు ఫల సాయం అందించాలన్న ఉద్దేశంతో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. శాంతిపురం మండల పరిధిలో సుమారు 500 ఎకరాలకు మామిడి, సపోటా వంటి పండ్ల మొక్కలతో పాటు, కలప ఆధారిత ఎర్రచందనం, బండి వేప, పెద్ద పనస, మహాగని వంటి మొక్కలు రైతులకు అందిస్తున్నామన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన కుప్పం ఉద్యానవన శాఖ ఏడీ పల్లవి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ

ప్రకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పర్యావరణ హితానికి అందించే మొక్కలను రైతులు సంరక్షించాలని, అందులో అంతర్ పంటగా రైతులు సాగు చేసే పంటలకు ప్రభుత్వం ద్వారా డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ షీట్, ఇతర పంట సబ్సిడీలను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం రైతులకు మొక్కల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నారాయణప్ప, సే ట్రీస్ సంస్థ ప్రతినిధి రష్మీ, మండల ఉద్యానవన శాఖ అధికారి వింధ్య, ప్రకృతి సంస్థ మండల ప్రతినిధి మురళీమోహన్, సిబ్బంది రామమూర్తి, విజయేంద్ర ,ప్రశాంత్ పాల్గొన్నారు.

ఓర్వలేకే ఎంపీపై అక్రమ కేసు: వైసిపి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఓర్వలేకే ఎంపీ మిథున్‌రెడ్డిపై అక్రమ కేసు బనాయించారని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఎంపి మిథున్‌రెడ్డి త్వరగా విడుదల కావలని కోరుతూ మండలంలోని మొగిలి వెంకటగిరి గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో వైస్ ఎంపీపీ సిరీస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, మాజీ జెడ్‌పీ ఛైర్మన్ కుమార్ రాజా, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, సర్పంచులు ప్రసాద్ రెడ్డి, వాణి ప్రియ, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం కోఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి: ఎంపీడీవో

ప్రజాశక్తి -వెదురుకుప్పం: వ్యాధులు రాకుండా జాగ్రత్తగా తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ పురుషోత్తం అధికారులను ఆదేశించారు. ఎంపిడివో అధ్యక్షతన మెడికల్ ఆఫీసర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులు డెండీ, మలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు కాలానుగుణంగా పారిశుధ్య కార్యక్రమాలు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ శుభ్రపరచడం, క్లోరినేషన్ కార్యక్రమాలు చేపట్టాలని ఊచించారు. ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కృష్ణ చైతన్య, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి, సిహెచ్ఓ మధుసూధన్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, సూపర్‌వైజర్ మోహన్ మురళి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడివో పురుషోత్తం

వరిలో నీటి యాజమాన్యంపై అవగాహన

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): గంగవరం వెలుగు కార్యాలయంలో సోమవారం వరి పంటలో నీటి యాజమాన్యం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు మాట్లాడుతూ వరిలో నీటి యాజమాన్యం పైన రైతులకు ఎడబ్ల్యుడి ఆల్టర్నేట్, వెడ్డింగ్ అండ్ డ్రైవింగ్ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు వరిలో నీరు అధిక మోతాదులో పెట్టకుండా నాట్లు వేసుకున్న తర్వాత సుమారు రెండు వారాల వరకు నీటిని పొలంలో ఉంచడం వల్ల కలుపు మొక్కలు నియత్రించ వచ్చున్నారు. ఏ డబ్ల్యుడి అంటే నీటి యాజమాన్యాన్ని తగ్గించేందుకు వరి పొలాలను క్రమానుకూలంగా ఎండబెట్టడం, తిరిగి నింపడం ఏడబ్ల్యు డి ఇరిగేషన్ షెడ్యూలింగ్ టెక్నిక్ ఈ పద్ధతి అనుసరించడం వల్ల 30 శాతం వరకు సాగునీరు ఆదా అవుతుందని తెలిపారు. 50 శాతం వరకు మీథేన్

ఉద్గారాల తగ్గించవచ్చుని, 15 శాతం వరకు ఇంధనాన్ని ఆదా చేసుకోవచ్చని పేర్కొన్నారు. తక్కువ వ్యవధి, సమానమైన ఎక్కువ దిగుబడి పొందవచ్చున్నారు. నేలను ఎల్లప్పుడూ పంటతో కప్పి ఉంచడం వల్ల సూక్ష్మజీవులు అభివృద్ధి పెంచవచ్చున్నారు. నేల కోతను నియంత్రించవచ్చని తెలిపారు. రైతులు పప్పు, నవధాన్యాలు, తీగజాతి రకాలతో నేలను సాగుచేసి సారంతో పాటు అధిక దిగుబడి నుండి రైతులు పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం రాఖీబా, ఏపిఎం మీరాబాయి, మాస్టర్ ట్రేట్కనర్స్ రెడ్డి కుమారి రెడ్డి రాణి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయకుని ఆలయంలో కర్ణాటక గవర్నర్

ప్రజాశక్తి- ఐరాల: కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాత్ తన కుటుంబ సభ్యులతో కలిసి కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని సోమవారం దర్శించుకున్నారు. ఆలయంలో గవర్నరు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పెంచల కిషోర్ , అర్చకులు సంప్రదాయబద్ధంగా గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాత్, వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా ఆహ్వానించారు.

వినాయకుని సేవలో హర్యానా మాజీ డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి -ఐరాల: వరసిద్ధి వినాయకుడిని హర్యానా మాజీ డిప్యూటీ సీఎం దుష్యంత్ సింగ్ చౌతాలా, మాజీ ఎంపీ గల్లా జయదేవ్ సోమవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంటు వాసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలు బహిరంగ వేలం: ఎస్ఐ

ప్రజాశక్తి-తవణంపల్లి: తవణంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన ఒక ఈచర్ లారీ , ఒక కారు, 7 మోటర్ సైకిల్ వాహనాలను చిత్తూరు జిల్లా అసిస్టెంట్ ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సూపర్‌రింటెండెంటు ఎస్ కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ తవణంపల్లి పోలీస్ స్టేషన్‌లో వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ ఏచిరంజీవి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ వేలంలో పాల్గొనాలనుకున్న వ్యక్తులు తవణంపల్లి పోలీస్ స్టేషన్‌లో అదే రోజు ఉదయం 10 గంటలకు సంబంధించిన రుసుము చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. ఇతర వివరాలకు తవణంపల్లి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని అయన పేర్కొన్నారు.

వర్షంతో తగ్గిన వేడి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: సోమవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల మధ్యలో వర్షం కురవడంతో వేడి కాస్త తగ్గు ముఖం పట్టింది. గత మూడు రోజులుగా ఎండ వేడి అధికంగా ఉండడంతో మండలంలో ప్రజలు ఉక్క పోతకు గురయ్యారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి వేడి తగ్గుముఖం పట్టి చల్లదనం రావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి -కార్వేటినగరం : త్వరలో రాష్ట్రంలో వంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించడానికి రూ.198 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపడుతామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. నియోజవర్గం లో కార్వేటినగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేయాలని పేర్కొన్నారు. జిడి నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరంలో సోమవారం ఈడిగపల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ రూ.20లక్షల 80 వేలతో నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఇంటింటికి వైద్య సేవలు అందించడంలో భాగంగా ప్రధాని మోడీ 2017లో విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. విలేజ్ క్లినిక్ ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 105 రకాల మందులను పంపిణీ చేస్తారని తెలిపారు. గుండె సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన వారికి రూ.45 వేల విలువ చేసే ఇంజక్షన్ ప్రభుత్వం ఉచితంగా అందించి ప్రాణాలు కాపాడుతుందన్నారు. ఇందులో భాగంగా గుండె సమస్యలతో అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి చేరుకున్న 3200 మందిలో 3,018 మంది ప్రాణాలను రక్షించగలిగామని తెలిపారు. జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధారాణి, ఆర్డీవో అనుపమ, ప్రభుత్వ వైద్య అధికారులు భువనేశ్వరి హేమశ్రీ, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు డైరెక్టర్ నాగేశ్వర రాజు, టిడిపి నాయకులు చెంగల్రాయల్ యాదవ్, జయశంకర్ నాయుడు, రవి యాదవ్ తిరుమల సోమశేఖర్, సర్పంచ్ పుష్పాంజలి, సర్వేశ్వర్, తంబయ్య, మోహన్, పరంధాం రుక్కు బాబు, తంగవేలు దయనిధి భీమయ్య, ఏకాంబరం, భాస్కర్, అమ్ములు , గంగాధర, శ్రీనివాసులు యాదవ్, దాసరి గణేష్, కె ప్రసాద్ జయకుమార్, దాము, మునిరాజులు, మునీంద్ర, జనసేన ఇన్‌చార్జ్ పొన్న యుగంధర్, చిట్టి బాబు, రాజశేఖర్ పాల్గొన్నారు.

మండల పరిధిలోని కేశవ కుప్పం పంచాయతీలోని పలసవాణి మిట్ట లో అరిమేని గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేకం కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సతీష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. జీడీనెల్లూరు నియోజక వర్గంలోని యువతకు ఉద్యోగాలు వచ్చేందుకు పరిశ్రమల ఏర్పాటుకు డాక్టర్ ఎమ్మెల్యే థామస్ ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. పిహెచ్ ఏర్పాటు చేయాలంటే అన్ని సౌకర్యాలు ఉన్నచోట ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి అన్నారు. పలసవాని మిట్ట గ్రామస్తులు మంత్రి సత్య కుమార్ యాదవ్ కు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిద్ధిరాజు గోపాల్ రాజుచ, రవిరాజు గ్రామస్తుల ఆధ్వర్యంలో మంత్రికి ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారులు డాక్టర్ సుధారాణి, ఆర్డీవో అనుపమ, ఎంపీడీవో చంద్రమౌళి, తహశీల్దార్ నాగరాజు, రాష్ట్ర పొల్యూషన్ బోర్డు డైరెక్టర్ నాగేశ్వర రాజు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న సహాయ కమిషనర్ ప్రసాద్

పీజీఆర్ఎస్‌కు ఎనిమిది ఫిర్యాదులు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్)కు ఎనిమిది ఫిర్యాదులు వచ్చి నట్లు సహాయ కమిషనర్ ఎ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ కు 3, పింఛనుకు 3, ప్రజారోగ్య విభాగానికి 1, తల్లికి వందనంకు1 చొప్పున మొత్తం 8 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్‌వో డాక్టర్ లోకేష్, ఎసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు, రేపు ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ పర్యటన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబరు ఈ నెల 5, 6వ తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నారని కలెక్టర్ సమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబరు తమ పర్యటనలో భాగంగా చిత్తూరు జిల్లాలోని ఎఫ్ పి షాపులు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టలను తనిఖీ చేయనున్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

టిడిపి నుండి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-చౌడేపల్లి: పలువురు టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. మండలంలోని వైసిపి సంస్థాగత ఎన్నికలు, గ్రామ కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి సమక్షంలో టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. శెట్టిపేట పంచాయతీ తోటకురపల్లి కి చెందిన కుమార్ రాజు, సింగిరిగుంటకు చెందిన రమేష్ నాయుడు, హరిలు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మిద్దింటి శంకరనారాయణ, మాజీ ఎంపీపీలు వెంకటరెడ్డి, రుక్మిణమ్మ, జంగాలపల్లి రమణ, సుధాకర్ రెడ్డి, షంషీర్ సాదిక్, కృష్ణారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ద్రావిడ విశ్వవిద్యాలయం విసి దొరస్వామి

ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి- గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నందమూరి తారకరామారావు క్లాస్ రూమ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఎం. దొరస్వామి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రావిడ భాషా సంస్కృతులపై ఎన్‌టిఆర్‌కు ఉన్న విశేషమైన ప్రేమవల్లే ఆయన ఈ విశ్వవిద్యాలయ స్థాపనకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. కిరణ్ కుమార్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య కే. శ్యామల, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య విజయవర్ధిని, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణ, యూనివర్సిటీ ఇంజనీర్ ఎంపి రఘుపతి ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

రెండెకరాల కోసం సుదీర్ఘ పోరాటం

పరిష్కరించకపోవడం తో కలెక్టరేట్ ఎదుట రైతు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: రెండెకరాల స్థలం కోసం దాదాపు 40 ఏళ్లుగా రెవెన్యూ అధికారులు, కలెక్టర్‌ల చుట్టూ తిరిగి విసిగిపోయిన రైతు సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్ ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. వికోట మండలం నడమంతరం గ్రామానికి చెందిన రైతు కుటుంబానికి చెందిన చౌడప్ప, శ్యామల దంపతులు సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌కు చేరుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్‌కు వచ్చారు. 40 ఏళ్లుగా ప్రభుత్వం మంజూరు చేసిన రెండు ఎకరాల స్థలం కోసం తిరుగుతున్నా పట్టించుకోకపోవడంతో మనస్థాపానికి గురయ్యారు. రామకృష్ణ అనే వ్యక్తి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితులు వాపోయారు. దాదాపు వందకు సార్లకు పైగా కలెక్టరేట్‌కు వచ్చి వినతి చేసినట్లు తెలిపారు. ప్రతి సారి మండల రెవెన్యూ అధికారుల వద్దకు పంపుతున్నారని కింది స్థాయి రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి అర్జీ ఇచ్చినా తిరిగి మండల రెవెన్యూ అధికార్ల వద్దకు వెళ్లాలని చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో తమ భూ సమస్య ఎప్పటికి పరిష్కారం అవుతోందో అనే ఆందోళనతో వెంట తెచ్చుకున్న పురుగుల మందును రైతు చౌడప్ప తాగినట్లు చౌడప్ప భార్య శ్యామల తెలిపారు. రైతు పురుగుల మందు తాగాడనే విషయం గుర్తించిన కలెక్టరేట్ సిబ్బంది హుటాహుటిన 108కు సమాచారం అందించి చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పురుగు మందు తాగిన చౌడప్ప

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లాలోని ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో తండోపతండాలుగా వస్తున్నారు . ఇక సంవత్సరాలకు కొద్ది సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం చిత్తూరు కలెక్టరేట్ వద్ద జరగడం బాధాకరం. నిజమైన బాధితులకు వెంటనే న్యాయం చేయాలి.. భూ సమస్యలు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. అధికార యంత్రాంగం ఎంత ప్రయత్నం చేసినా రాజకీయ ఒత్తిళ్లతో ఎవరు అధికారంలో ఉంటే అధికార పార్టీ నాయకులు పేదలపై దౌర్జన్యాలకు పాల్పడుతూ భూములు స్వాధీనం చేసుకునే పని చేస్తున్నారు. అన్ని రకాల రికార్డులు పేదలకు ఉన్నప్పటికీ అలాంటి భూములను కూడా కొంతమంది రెవెన్యూ అధికారుల వ్యవహారంతో భూములు పెద్దలకు వెళ్లిపోతున్నాయి. దీంతో పేదలు ఆఫీసులు చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయి ఇంకా చావే పరిష్కారమని ఆత్మహత్యలు పాల్పడుతున్నారంటే సమస్యలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.. సోమవారం వికోట మండలం చౌడప్ప అనే బాధితుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడ్డాడు. అతనికి అన్ని రకాల పట్టాలు ఉన్నప్పటికీ ఆ స్థలంపై దౌర్జన్యంగా ఆక్రమించే పని చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు కూడా వారికి వత్తాసు పలుకుతున్నారు. ఇలాంటి సంఘట నలు కుప్పం, పలమనేరు నియోజకవర్గాలలో అత్యధికంగా వెలుగుచూస్తున్నాయి. వెంటనే వీటిని పరిష్కరించాలి..

- సీపీఎం చిత్తూరు జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

- పిజిఆర్ఎస్‌లో 320 వినతులు
- కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ వద్దని కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. మొత్తం వివిధ శాఖలకు సంబంధించి 320 అర్జీలు అందాయని తెలిపారు. కలెక్టర్‌తో పాటు జేసీ జి విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్‌లు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసు లు, డిప్యూటీ కలెక్టర్లు విజయలక్ష్మి, ప్రసన్న కుమారిలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆగస్టు నెలాఖరుకు కుప్పానికి హంద్రీ-నీవా నీరు

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి- రామకుప్పం: శ్రీశైలం నుంచి హంద్రీ-నీవా కాలువ ద్వారా కుప్పానికి ఆగస్టు నెలాఖరులోపు నీటి జలాలు వస్తున్నాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం తెలిపారు. సోమవారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో 87 శాతం పనులు పూర్తి అయినప్పటికీ 13 శాతం మాత్రమే మిగిలి ఉన్నా, వైసిపి ప్రభుత్వం పాలయాపన చేస్తూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సినిమా సెట్టింగులు చేసినట్లుగా నీటిని నిల్వ ఉంచి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మరుసటి రోజే నీరు ఇంకిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీ మేరకు హంద్రీనీవా జలాలను కుప్పానికి తీసుకొస్తున్నారన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంతో రైతులు సాగు చేస్తున్న కూరగాయల పంటలకు ఎగుమతులతో ఆర్థిక అభివృద్ధి చెందుతారన్నారు. కుప్పం ప్రాంతాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అధికార యంత్రాంగం ,ప్రజా ప్రతినిధులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం మణీంద్రం ఎంపీటీసీ సెగ్మెంట్ ఉపఎన్నిక టిడిపి అభ్యర్థి అరుణ కు బి ఫారం అందించారు. ఈ సందర్భంగా రామకుప్పం సింగల్ విండో అధ్యక్షుడిగా రఫీ, సభ్యులుగా కె.ఎన్. సురేష్, ఆంజప్ప బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, నరసింహులు, ఆంజనేయ రెడ్డి, చలపతి, చిన్ని కృష్ణ, నందా రెడ్డి, చంద్రారెడ్డి, రాజ్ కుమార్, సత్యేంద్ర శేఖర్, డాక్టర్ వెంకటేష్,గంట్లప్ప గౌడు, గుర్రప్ప, ఆదిల్,జనసేన నేతలు నరేష్, హరీష్, పాల్గొన్నారు.


సిఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్సీ

టిటిడి ఆలయాలకు 'సౌభాగ్యం' మెటీరియల్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్తంగా టీటీడీకి చెందిన 51 ఆలయాలలో సౌభాగ్యం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు, పుస్తక ప్రసాదాలు సదరు 51 ఆలయాలకు చేరుకున్నాయి. వరలక్ష్మీ వ్రతం రోజున టీటీడీ ఆలయాలలో సౌభాగ్యం పేరుతో మహిళలకు గాజులు, పసుపు, కుంకుమ, అక్షింతలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఏపీ, తెలంగాణలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఓ అజ్ఞాత భక్తుడు విరాళంగా అందించిన 8 లక్షల గాజులు, 1.40 లక్షల కంకణాలు, 1.40 లక్షల పసుపు దారాలు, 1.40 లక్షల అమ్మవారి కుంకుమ ప్యాకెట్లు, అమ్మవారి లక్ష్మీ అష్టోత్తర శత నామావళి పుస్తక ప్రసాదాలను సదరు ఆలయాలకు చేరుకున్నాయి. శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జరగనున్న వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని తిరుచానూరు నివాసి, ప్రముఖ సివిల్ ఇంజనీర్ బుసా షర్మిల షణ్ముగం దంపతులు శ్రీ పద్మావతి అమ్మవారికి 5 వేల డిజైన్ల గాజులు, 10వేల కంకణాలు, 10 వేల పసుపు కుంకుమ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బాబు స్వామి, ఏఈఓ దేవరాజులు సూపరింటెండెంట్ వాణి, ప్రసాదాల ఇన్స్పెక్టర్ సుబ్బరాయులు పాల్గొన్నారు.

శ్రీవారిసేవలో ప్రముఖులు

ప్రజాశక్తి -తిరుమల: తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మంత్రి పార్థసారథి స్వామివారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో ఆయన తన కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. తొలుత టీటీడీ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వారికి వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయని అన్నారు. వర్షాలు సమద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని.. ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. విజన్- 2047 స్వర్ణాంధ్ర, రాష్ట్ర అభివద్ధి కోసం కష్టపడుతున్న సీఎం చంద్రబాబు ఆలోచనలు నెరవేరాలని స్వామివారిని కోరుకున్నట్లు మంత్రి చెప్పారు. అదేవిధంగా ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ స్వామివారికి దర్శించుకున్నారు. నటులు సూర్య, జ్యోతిక దంపతులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ విరామం సమయంలో తమ పిల్లలు దియా, దేవల్‌తో కలిసి శ్రీవారి సేవలో పాల్గొన్నారు. శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, స్వామివారిని దర్శించుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని సూర్య చెప్పారు.

అక్షర పురుషోత్తమ మండపంలో ద్వాదశ కలశస్థాపన

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మూడు రోజులు పాటు నిర్వహిస్తున్న భాష్యోత్సవం, జాతీయ సదస్సులో భాగంగా సోమవారం, అక్షర పురుషోత్తమ మండపంలో ద్వాదశ కలశ స్థాపన కార్యక్రమం అద్వైత వేదాంత విభాగం అధ్యక్షులు ప్రొ.గణపతి భట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రుద్ర ఏకాదశి వైదిక కార్యక్రమం, హోమం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దర్శన అలంకార వేదిక కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయంలో ఉన్న దర్శన విభాగ అధ్యాపకులకు సన్మానం, దర్శన శాస్త్రీయ విషయాలపై చర్చాగోష్టి జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి అధ్యక్షత వహించగా, శ్రీ స్వామి నారాయణ సంప్రదాయ శోధసంస్థానం అక్షరధామం న్యూఢిల్లీ అధ్యక్షులు సాదు భద్రేశదాసస్వామి విచ్చేసి ఈ దర్శన శాస్త్రీయ విషయాలపై చర్చ గోష్టి చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్‌గా ఉత్కల పీఠం డైరెక్టర్ డా.జ్ఞానరంజన పండా, దర్శన విభాగధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఇద్దరు యువకులు మృతి

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి): తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారి పనపాకం ఫ్లై ఓవర్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం, తుంబుగానిపల్లి గ్రామానికి చెందిన గడ్డం హరీష్ నాయుడు(27), కొల్లా పరందం (33) తిరుపతి నుండి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా పనపాకం సమీపంలో ఫ్లై ఓవర్ పనులు పెండింగ్లో ఉన్నందున సింగల్ రోడ్ లోనే రాకపోకలు సాగుతుండటంతో ఈ ప్రమాదం సంభవించింది. సింగల్ రోడ్డులో చిత్తూరు వైపు వెళుతుండగా చిత్తూరు నుండి తిరుపతి వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో హరీష్ నాయుడు, పరంధాములు రోడ్డుపై పడ్డారు. వారిరువురి తలలకు తీవ్ర గాయమై రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందారు. హరీష్ నాయుడు ప్రైవేటు వాహన డ్రైవరుగా పనిచేస్తున్నాడు. కొల్లా పరంధాం రంగంపేటలోని శ్రీ విద్యానికేతన్ కాలేజీలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఈ ప్రమాదంతో పూతలపట్టు యనాయుడుపేట జాతీయ రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయి. స్థానికులు హైవే పెట్రోలింగ్ సిబ్బంది, చంద్రగిరి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాలకు పంచనామా చేసి, శవ పరీక్ష నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చంద్రగిరి పోలీసులు తెలిపారు.

చెవిరెడ్డితో చంద్రగిరికి చెడ్డపేరు

: ఎమ్మెల్యే నాని

ప్రజాశక్తి - రామచంద్రపురం: చంద్రగిరికి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అవినీతితో చెడ్డ పేరు వచ్చిందని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఆరోపించారు. సోమవారం తిరుపతి రూరల్ మండలం రఘునాథ రిసార్ట్స్, నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ప్రజాప్రతినిధిగా ఉంటూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లిక్కర్ స్కామ్, దొంగ ఓట్లు నమోదు, తుడా నిధులు దుర్వినియోగానికి పాల్పడి చంద్రగిరికి మాయని మచ్చ తెచ్చిపెట్టారన్నారు. గడచిన ఐదేళ్లలో ఎన్నో అక్రమాలు చేశారని, కోట్లాది రూపాయలు వెనకేసుకున్నారన్నారు. కోర్టు బయట అధికారులకు బెదిరింపులు, కోర్టు లోపల న్యాయమూర్తి ముందు ఏడ్పులు ఎవరికోసమో చెవిరెడ్డి చెప్పాలన్నారు. మద్యం కుంభకోణంలో చెవిరెడ్డి పాత్ర ఎంతుందో జగన్ పాత్ర కూడా అంతే ఉందన్నారు. దుబాయ్, శ్రీలంకలో మద్యం కుంభకోణంలో సంపాదించిన హవాల డబ్బులు మార్చినట్లు ఆధారాలున్నాయన్నారు. లిక్కర్ స్కామ్‌ను సిబిఐ, ఈడీలచే విచేరాణ చేయించాలని కోరారు. తుమ్మలగుంట దేవాలయంలో అవినీతిని బయటకు తీస్తానని, దేవాలయాన్ని ప్రభుత్వాధీనంలో తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిడిఎంఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు, ఏ ఈశ్వర్ రెడ్డి, ఏ మధు నాయుడు, ప్రదీప్ రెడ్డి, గణపతి నాయుడు, అవిలాల సుధాకర్, ఒంటి మునిశేఖర రాయల్, పిపాసి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్మార్ట్ మీటర్ల ఏర్పాటు రద్దు చేయాలని కోరుతూ గూడూరు, అశోక్ నగర్, 7వ వార్డు లో సిపిఎం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు స్మార్ట్ మీటర్లతో విద్యుత్ బిల్లులు భారంగా మారతాయన్నారు. అదానికి కోట్లు కూడపెట్టేందుకే స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చారని మండిపడ్డారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేసి, ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగించడంపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఆగస్టు 11వ తేదీ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం నాయకులు పుట్టా శంకరయ్య, రామిరెడ్డి, రమణయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - తిరుమల: తిరుమల, తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో అన్న ప్రసాద తయారీ, భక్తులకు ఇస్తున్న బోజనాన్ని టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి సోమవారం తనిఖీ చేశారు. భక్తులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు.

గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందాలి

గిరిజనులకు ఆధార్ కార్డులు తీయిస్తున్న తహశీల్దార్ వెంకట ప్రసాద్, మట్టం శ్రావణి రెడ్డి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గిరిజనులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గూడూరు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకట ప్రసాద్ గిరిజనులకు ఆధార్ కార్డు నమోదు కొరకు 48 స్థానిక ఆధారిత సర్టిఫికెట్లను మంజూరు చేశారు. అనంతరం ఆధార్ సెంటర్‌లో చెన్నూరుకు చెందిన 48 మంది గిరిజనులకు ఆధార్ గుర్తింపు కార్డులు తీయించారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు గిరిజనుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, ఆధార్ గుర్తింపు కార్డు లేకపోవడం వలన ప్రభుత్వ పథకాలకు అర్హత పొందడం లేదన్నారు. దీనితో వారికి ప్రభుత్వ పథకాలు అందేందుకు ఆధార్ కార్డు లేని గిరిజనులకు ఆధార్ గుర్తింపు కార్డులును తీయించడం జరిగిందన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

పోలీస్ జాగిలం మృతి.. ఖననం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: జిల్లా ఎస్.పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు జిల్లా డాగ్ కెనాల్ వద్ద పోలీసు జగిలం 'పృథ్వి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి గౌరవ వందనం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. తిరుపతి జిల్లా పోలీస్ శాఖకు 24.01.2015 నుండి 08.08.2023 వరకు విశేష సేవలందించి, 2023 లో పదవీ విరమణ పొందిన పృథ్వి అనే పోలీస్ జాగిలం సోమవారం వయోభారంతో మృతి చెందింది. జిల్లా పోలీస్ శాఖకు పృథ్వి పోలీస్ జాగిలం సేవలు చిరస్మరణీయమని శ్రీనివాస్ రావు అదనపు ఎస్పీ కొనియాడారు. జాగిలం మృతికి సంతాప సూచకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిముషాలు మౌనం పాటించారు. లాబ్రడార్ రిట్రైవర్ జాతికి చెందిన పృథ్వి (హ్యాండ్లర్ ఏఆర్ పీసీ 2853 మోహన్) పలు వివిఐపిల బందోబస్తు విధులు, సిఎం బందోబస్తు విధులు, తిరుమల బ్రహ్మోత్సవాలలో సమర్థవంతంగా విధులు నిర్వహించి, పలువురి ప్రశంశలు పొందింది. బాంబు బెదిరింపు కాల్స్ వచ్చినప్పుడు, అసెంబ్లీ బందోబస్తు విధుల్లో, ఎన్నికల పక్రియలో బందోబస్తు విధుల్లో, కౌంటింగ్ సెంటర్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంశలు అందుకుంది.

విద్యార్థుల హక్కులను హరించొద్దు: ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - సత్యవేడు : పాఠశాలలోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రుల మినహా ఎవరు అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు మురళి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు దలవాయి అగ్రహారం చెక్ పోస్ట్ నుండి గోడ గడియారం కూడలి వరకు రాస్తారోకు నిర్వహించి, పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులను దగ్ధం చేసి తమ నిరసనను తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మురళి మాట్లాడుతూ విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉందన్నారు. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లిన వారికి ఈ ఉత్తర్వుల ద్వారా అనుమతులు ఉండమన్నారు. తద్వారా విద్యార్థుల సమస్యలు బయటకు రాకుండా విద్యార్థుల నోరు నొక్కే ప్రయత్నం సరైనది కాదన్నారు. యువత ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో విద్యా వ్యాపారాన్ని, అక్కడ జరిగే అరాచకాలను ప్రజా సంఘాలు ఎస్ఎఫ్ఐ ఇతర విద్యార్థి సంఘాలు అడ్డుకుని ప్రభుత్వం దృష్టికి తెచ్చే అవకాశం లేదన్నారు. దీంతో వారి దోపిడీని పెంచుకోవడానికి ఈ ఉత్తర్వులు దోహదపడుతుందన్నారు. కావున ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ

ప్రజాశక్తి - తిరుమల: శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలకు సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణం జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. శ్రీవారి ఆలయంలో ఆగస్టు 5 నుంచి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. అంకురార్పణ కారణంగా సోమవారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది.

ఏపీ పీజీసెట్ అడ్మిషన్లకు కౌన్సెలింగ్ నిర్వహించండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పీజీ కోర్సులకు సంబంధించి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభించాలని సోమవారం శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలోనున్న ఏపీ పీజీసెట్ పరీక్షల నిర్వహణ కన్వీనర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లకు ఏఐఎస్ఏ, ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి చిన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పీజీ ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలు విడుదలై దాదాపు నెల రోజులు గడుస్తున్నా నేటికీ అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించకపోవడం సరి కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యల వల్ల యూనివర్సిటీలలో పిజి చదివే విద్యార్థులు లేక తరగతి గదులు ఖాళీగా దర్శనమిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన గ్రామీణ నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్య కోసం దాదాపుగా నాలుగు నెలలు పైగా నిరీక్షిస్తున్నారని వాపోయారు. రాష్ట్రంలో వేలాదిగా విద్యార్థులు ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాలతో ఉన్నత విద్య పూర్తిగా నాశనమయిందని ఆక్రోశించారు. ఇప్పుడైనా వర్సిటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించి యూనివర్సిటీలే స్వయంగా అడ్మిషన్లు చేపట్టుకునే విధంగా విధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఏపీపీజీసెట్ కన్వీనర్ పీసీ వెంకటేశ్వర్లు స్పందిస్తూ ప్రతి ఎంట్రన్స్ టెస్ట్‌కు రెండు రకాల కన్వీనర్లని ప్రభుత్వం నిర్ణయిస్తుందని, పరీక్షలు నిర్వహించడం ఫలితాలు విడుదల చేయడం వరకే నా పరిధి అని, అడ్మిషన్లకు సంబంధించి ఉన్నత విద్య మండలి మరొక కన్వీనర్‌ని నియమిస్తుందని, మీ విజ్ఞప్తిని ఉన్నత విద్య మండలి చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

తల్లిపాలు శిశువుకు అమృతతుల్యం

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. డి. ఉమాదేవి శ్రీనివాస మంగాపురం రోడ్డు, ఎస్వీ నగర్, అంగన్వాడి కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రపంచానికి ఆరోగ్యవంతులు, శక్తివంతులు అయిన శిశువులను అందించవలసిన బాధ్యత తల్లులపై ఉందని, కనుక తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డాక్టర్ ఎం ఇంద్రాణి, అంగన్వాడీ టీచర్ ప్రభ ఏఎన్ఎం ఇతర సిబ్బంది , స్వయం సహాయక సంఘ మహిళలు, బాలింతలు పాల్గొన్నారు.

అంగన్వాడి భవనాలకు మరమ్మతులు నిర్వహించండి

ప్రజాశక్తి - తొట్టంబేడు : మండలంలోని అంగన్వాడి సెంటర్లను పరిశీలించి మరమ్మత్తులు చేపట్టాలని, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మండలాధ్యక్షులు గాలి మురళి నాయుడు సి.డి.పి.ఓని సోమవారం కోరడం జరిగింది. అంగన్వాడి కేంద్రాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించాలని, అంగన్వాడి కేంద్రాల భవనాలు బాగా దెబ్బతిని, స్లాబ్ నుండి పెచ్చులు ఊడి పడుతున్నాయన్నారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలన్నారు. చిన్నారులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతు శిక్షణ కార్యక్రమం

ప్రజాశక్తి - తొట్టంబేడు : మండల కేంద్రంలోని స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో పి.ఎమ్.ఆర్.కె.వి పథకం కింద జిల్లా వనరుల కేంద్రం, తిరుపతి వారిచే సోమవారం రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సాగుభూమికి జీవాన్ని, భూసారాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని తెలిపారు. తద్వారా రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.డి రమేష్ రెడ్డి, తొట్టంబేడు మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రాబోవు వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం పుత్తూరులో వైద్యాధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. యూపీహెచ్ సి గోవిందపాలెం, ఆరేటమ్మ కాలనీ పీహెచ్సీ గొల్లపల్లి, పరమేశ్వర మంగళం మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వివిధ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్‌సి గోవిందపాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏఆర్ రమేష్, యుపిహెచ్‌సి ఆరేటమ్మ కాలనీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆశ, పిహెచ్సి గొల్లపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

శబ్దకాలుష్యం నివారించండి

ప్రజాశక్తి - తిరుపతి సిటి : నగరంలో పెరుగుతున్న శబ్దకాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని మోటర్ వాహనాల్లో అవసరం లేని ధ్వని హారన్లు, మార్పిడి సైలెన్సర్లు బిగించడం పూర్తిగా నిషేధించామని డిఎస్పి పి.రామకృష్ణాచారి అన్నారు. ఎవరైనా అనధికారికంగా బిగిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెకానిక్‌లు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ట్రాఫిక్ సిఐ సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

కల్తీ నూనెల విక్రయాలపై తనిఖీలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఫుడ్ సేఫ్టీ కమిషనర్ , జాయింట్ ఫుడ్ కంట్రోలర్ వారి ఆదేశాల మేంకు తిరుపతి జిల్లా ఫుడ్ సేఫ్టీ డిపార్ట్మెంట్ వారు ఆహార సంబంధిత వంటనూనెల పైన వచ్చిన ఫిర్యాదుల మేరకు తిరుపతి నందు వివిధ దుకాణములను సోమవారం తనిఖీ చేశారు. తిరుపతి నందు గల ఇందిరా ప్రియదర్శిని వెజిటేబుల్ మార్కెట్‌లోని ఆయిల్ హోల్సేల్ దుకాణంలో పామాయిల్, సన్ఫ్లవర్ ఆయిల్, రైస్ బ్రాన్ ఆయిల్ శాంపిల్స్ సేకరించారు. హోటల్స్, రెసారెంట్, స్వీట్స్ దుకాణాల్లో ఉపయోగించిన నూనను ప్రభుత్వ గుర్తింపు పొందిన రూకో అనగా కుకింగ్ ఆయిల్ సేకరించే వెండర్‌కు మాత్రమే విక్రయించాలని ఆదేశించారు. దీన్ని బయోడీజిల్ తయారికీ ఉపయోగిస్తారన్నారు. అలాకాకుండా గుర్తింపు లేని వర్తకులకు విక్రయిస్తే వారు ఇతర చిరు వ్యాపారులకు విక్రయించే ఆస్కారం ఉందన్నారు. 6 ఆయిల్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించారు. ఈ తనిఖీలలో తిరుపతి జిల్లా ఫుడ్ కంట్రోలర్ జి.వెంకటేశ్వరరావు, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి జగదీష్ పాల్గొన్నారు.

తిరుమల క్యూలైన్లలో కేటుగాళ్లు

ప్రజాశక్తి -తిరుమల: తిరుమలలో దొంగలు రెచ్చిపోతున్నారు. స్వామి వారి దర్శనార్థం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులే టార్గెట్‌గా దొంగలు దోపిడీలకు పాల్పడుతున్నారు. మహిళా భక్తుల మెడలో ఉన్న మంగళ సూత్రాలు కాజేస్తున్న అంతరాష్ట్ర దొంగలను తిరుపతి వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీవారి ఆలయ వెండివాకిలి, పీఏసీ-3 దగ్గర కొందరు మహిళా భక్తుల మంగళ సూత్రాలను ఈ దొంగలు కాజేశారు. రద్దీ, తోపులాటల సమయంలో భక్తుల దష్టి మరల్చి చాకచక్యంగా ఈ ముఠా దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇద్దరు మహిళా భక్తుల ఫిర్యాదుతో రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు మహారాష్ట్రకు చెందిన ఆరుగురు దొంగలను ఆరెస్ట్ చేశారు. 87 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక స్కార్పియో వాహనం స్వాధీనం చేసుకున్నారు. తిరుమల శ్రీవారి సన్నిధిలో ఇలాంటి దుశ్చర్యకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని పోలీసులు హెచ్చరించారు.

సమాజాభివృద్ధిలో వాణిజ్యం కీలకం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: వాణిజ్యం ద్వారా సమాజిక అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని డాక్టర్ బి చంద్రమౌళి పేర్కొన్నారు. సోమవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ అంతర్జాతీయ వ్యాపార విధానాలు, మార్కెట్ స్థితిగతులు, వివిధ దేశాల వ్యాపార స్వభావం, వినియోగదారుల ప్రవర్తన మొదలైన అంశాలపై అంతర్జాతీయ వాణిజ్యం ఆధారపడి ఉంటుందన్నారు. వాణిజ్యాన్ని గురించి అవగాహన చేసుకోవడం కామర్స్ విద్యార్థుల ముఖ్య కర్తవ్యమని కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎ.దేవకి సూచించారు. ఈ కార్యక్రమంలో జి. గంగయ్య, డాక్టర్ వాసవి, డాక్టర్ శ్రీనివాసులు, లక్ష్మీబాయి, నాగరాజు, జ్యోతి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు,

స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత కేన్సర్ స్క్రీనింగ్

ప్రజాశక్తి - కేవీబీపురం: టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం కెవిబి పురం మండల కేంద్రంలోని పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. 7న నిడిగుర్తి, చిన్నపాండూరు, 11న వళ్లిపేడు, చింతవరం, 14న వరగళి, బాలిరెడ్డిపాళెం, 18న జికె.పల్లి, చెన్నూరు, 21న బాలాయపల్లి, డక్కిలి, 25న చిట్టేడు, చిల్లకూరు, 28న దాసుకుప్పం, బంగారుపేటలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

కొండపై కుండపోత

ప్రజాశక్తి -తిరుమల: తిరుమలలో భారీ వర్షం కురిసింది. సోమవారం కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొండలపై నుంచి భారీగా నీరు రావడంతో షాపులు, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. భక్తులు తడిచి ముద్దయ్యారు. వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారిపోవడంతో భక్తులు ఉల్లాసంగా గడిపారు. తిరుమల గిరుల అందాలను చూసి తనివితీరా ఆస్వాదించారు. ఓ పక్క వెంకన్న నామస్మరణం, మరోపక్క మనస్సును ఆహ్లాదపరిచే జడివానతో భక్తులు పరవశించిపోయారు. వీడియోలు తీస్తూ, ఫొటోల్లో అందాలను బంధించారు. ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో మరో 4 రోజులు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. దీంతో తిరుమలలోనూ మరో 4 రోజులు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

బ్రహ్మోత్సవానికి ఆహ్వానం

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్: 9న జరుగనున్న శ్రీ ద్రౌపతి దేవి, ధర్మరాజులు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను నిర్వాహుకులు ఎమ్మెల్యే గాని భాను ప్రకాష్‌కు అందించారు. ఈ సందర్భంగా ఎమ్యేల్యేను పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, బాబు నాయుడు, టీవీఎస్ ప్రసాద్ నాయుడు, మధు బాబు నాయుడు, జయ చంద్ర నాయుడు, టిడిపి నాయకులు సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరవుతానని తెలిపారు.

మహిళల భద్రతకే శక్తి యాప్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :స్థానిక ఎస్.కే.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నిబంధనలు, శక్తి యాప్ ఉపయోగం మొదలైన అంశాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ ఏఎస్ఐలు ఝాన్సీ , విజయశ్రీలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సైబర్ క్రైమ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచుకోవాలని, శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ శక్తి యాప్‌ను అందరూ డౌన్లోడ్ చేసుకుని, ఆపద సమయాల్లో పోలీసుల సహకారం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఝాన్సీ వాణి, ఎన్.సి.సి. కోఆర్డినేటర్ మైమూన్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ పీర్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

47వ రోజూ నిరసన

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: వెంకటగిరి మున్సిపల్ ఆఫీసులో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన దీక్షలు 47వ రోజుకు చేరాయి. శిబిరాన్ని ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు 11 డిమాండ్స్‌తో 47 రోజుల నుండి దీక్షలు చేస్తుంటే ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. చైర్ పర్సన్, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకొని కార్మికుల సమస్యలు పరిష్కారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చిరంజీవి ఎస్ఎఫ్ఐ నాయకులు యంవి రమణ, మున్సిపల్ యూనియన్ నాయకులు జిల్లా జాయింట్ సెక్రెటరీ పెంచలయ్య, సుబ్బయ్య, ప్రసాద్, పాండ్ర రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఏర్పాటు చేసిన పరిశ్రమల యజమానులు వేల ఎకరాలు భూములు ప్రభుత్వ నుండి తీసుకున్నారు, కానీ ఆ పరిశ్రమలు ప్రస్తుతం మూతపడి శిథిలావస్థలో ఉన్నాయని, 5 సంవత్సరాలు కూడా పరిశ్రమలు నడపలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివా సులురెడ్డి రెడ్డి పేర్కొన్నారు. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ చిల్లకూరు మండలం లో వేల ఎకరాల్లో ఏర్పాటుచేసిన ఎస్‌బిక్యూ స్టీల్ పరిశ్రమ, చింతవరంలో ఏర్పాటు చేసిన మాస్ అపెరల్ ఫ్యాబ్రిక్ పరిశ్రమలు కోట్ల రూపాయలు బ్యాంకుల వద్ద రుణాలు పొంది నేడు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. పేదలకు పంచాల్సిన ప్రభుత్వ భూములను బడా బాబులకు అప్పగించి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. పరిశ్రమలు కోసం తీసుకున్న భూముల్లో సిలికా వ్యాపారం చేయాలని ప్రభుత్వ అనుమతులకోసం ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపయోగంగా ఉన్న భూములు ఆయా ప్రాంతాల్లో రైతులకు పంచాలని కాంగ్రెస్ పార్టీ నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో రావూరి బ్రహ్మయ్య, గుంట మడుగు సుబ్బారామ రాజు, వేమయ్య, శీహరి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కోనేరు నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - నాగలాపురం:నాగలాపురం మండలం, సురుటపల్లిలో వెలసిన శ్రీ సర్వ మంగళ దేవి సమేత శ్రీ పల్లి కొండేశ్వరాలయ ఆవరణలో కోనేరు (పుష్కరణి) నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ ఈవో లత మాట్లాడుతూ ఈ పుష్కరిణి నిర్మాణానికి కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి చొరవతో చెన్నైకి చెందిన కార్తీక్ కుటుంబ సభ్యులు సుమారు 70 నుంచి 80 లక్షల రూపాయలు విరాళం ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు.











రికార్డులు తారుమారు చేశారని నిరసన

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని రాజుపల్లి గ్రామానికి చెందిన ఎరుకుల కులానికి చెందిన మంగమ్మ పొలానికి సంబంధించిన రికార్డులు తారుమారు చేసిన రెవెన్యూ అధికారుల పనితీరుపై ఆగ్రహించిన మాల మహానాడు నాయకులు రెవెన్యూ అధికారిని సస్పెండ్ చేయాలని కోరుతూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. బాధితులకు న్యాయం చేయాలని లేదంటే ధర్నా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు యామల సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ మనోహర్, యామల చంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్, జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య, మండల అధ్యక్షుడు మంజునాథ్, మండల యువత అధ్యక్షుడు వెంకటేష్, ప్రజాసంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బడి బయటి విద్యార్థులను స్కూల్లో చేర్పించండి

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలల్లోని పిల్లలు డ్రాపౌట్స్ గా మిగిలిపోకూడదని వారిని స్కూల్లో చేర్పించాలని బైరెడ్డిపల్లి మండల సిఆర్పి షాబుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం తీర్థం జడ్పీ హైస్కూల్ పరిధిలోని కృష్ణమూర్తి కుమారుడు రాజేష్ అనే విద్యార్థి గత సంవత్సరం తీర్థం హైస్కూలులో 9వ తరగతి చదువుతూ ఆర్థిక కారణాల వల్ల చదువును మధ్యలో మానివేశాడు. ఇంటి వద్ద పొలం పనులు చేసుకుంటున్న అతనిని తీర్థం హైస్కూల్ ఉపాధ్యాయులు ముకుంద రెడ్డి, మధుసూదన్ రావు,రమేష్ బాబు, తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థి వద్దకు వెళ్లి విద్య వల్ల కలిగే లాభాలను వివరించి వాళ్లకుటుంబ సభ్యులకు నచ్చజెప్పి విద్యార్థిని మళ్లీ స్కూల్లో చేర్పించారు. ఆ విద్యార్థికి కావలసిన పుస్తకాలను , అతనికి అందించవలసిన మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు జరిగే విధంగా చర్యలు తీసుకొని పదవ తరగతి లో చేర్పించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు అన్నీ అతనికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇలాంటి డ్రాపౌట్ విద్యార్థులు ఉంటే మండల ఎంఈఓ రాజగోపాల్ ని , ఎం ఆర్ సి లను సంప్రదించాలని వారు తెలిపారు.

మురుగునీటి కాలువల నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్ : నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న మురుగునీటి కాలువ నిర్మాణాలను మేయర్ ఎస్ అముద పరిశీలించారు. సోమవారం నగరపాలక పరిధిలోని 39వ వార్డు గోకులం వీధిలో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మిస్తున్న రెండు మురుగునీటి కాలువలను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. పనుల్లో నాణ్యత ఉండాలని, వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల పాలిట శాపం..

- మాజీ మంత్రి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి -విజయపురం (నగరి): ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రిగా లోకేష్‌ల నిర్వాకం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. జగనన్న పాలనలో ఒక్క విద్యార్థికీ ఒక్క ఏడాది కూడా ఫీజు రీ యింబర్స్ మెంట్ కష్టం రాకుండా జాగ్రత్తపడ్డారన్నారు. కానీ ప్రస్తుత పాలనలో, విద్యాశాఖ మంత్రిగా లోకేష్ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో సుమారు 600 మంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక, యూనివర్శిటీలు సర్టిఫికేట్లు ఇవ్వక ఉన్నత విద్య అయిన ఎంటెక్ చాన్స్‌ను కోల్పోయారని ఆరోపించారు. రాష్ట్రంలో లక్షల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెడుతూ, పథకాన్ని నీరుగార్చడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తునే నాశనం చేస్తున్నారన్నారు.

'వంగాలనన్న ముసలమ్మ కూడా బటన్ నొక్కుతుందని' డైలాగ్‌లు చెప్పిన వాళ్లు నేడు ఫీజు రీయింబర్స్‌మెంట్ బటన్ నొక్కడానికి ఎందుకింత కష్టపడుతున్నారన్నారు. పాలన ఇలాగే కొనసాగితే ప్రభుత్వం విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.

బ్యాగులు, బిస్కెట్‌లు పంపిణీ

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : జాతీయ చేనేత వారోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ పిల్లలకు స్థానిక చేనేత కార్మిక యూనియన్ నాయకులు బ్యాగులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. సోమవారం జాతీయ గ్రామీణ సాక్షరతా మిషన్, న్యూఢిల్లీ వారి సహకారంతో చేనేత కార్మిక యూనియన్ గౌరవ అధ్యక్షులు కేవీ కుప్పయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పంపిణీ కార్యక్రమానికి చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వాసు ముఖ్య అతిథిగా విచ్చేశారు. మండలంలోని మాంగాడు, మంగాడు హరిజనవాడ, నగరి ఎస్టీ కాలనీ, నగరి బాలికలు, నగరి తలారి వీధి అంగన్వాడి సెంటర్లకు వెళ్లిన వారు విద్యార్థులకు బ్యాగులు, బిస్కెట్లు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వాసు మాట్లాడుతూ చేనేత వారోత్సవాలు నిర్వహించుకునేందుకు తామెంతో సంతోషిస్తున్నామన్నారు. విద్య పిల్లలకు చాలా

అవసరమని తెలిపారు. నర్సరీ స్థాయి నుంచి పిల్లలకు బలమైన పునాది కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరి మాజీ ఎంపీపీ మీరా, స్థానిక నాయకులు జ్యోతి నాయుడు, గుణశేఖర్, చేనేత కార్మిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందల బాలాజీ, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఎరువుల కొతర సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఎరువుల కొతర సమస్యను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరుకు వైసిపి నాయకులు సోమవారం వినతి చేశారు. పార్లమెంట్ పరిశీలకులు చావా రాజశేఖర్ రెడ్డి , చిత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంసీ విజయానంద రెడ్డి, పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సునీల్ , కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్సీ భరత్, మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా, రైతు నాయకులు కష్ణారెడ్డి మొదలియార్ రాష్ట్ర అధ్యక్షులు జ్ఞాన జగదీష్ , ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర మహిళా విభాగ జనరల్ సెక్రెటరీ గాయత్రీ దేవి పాల్గొన్నారు.

శక్తి యాప్ పై అవగాహన

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్: మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అత్యవసర సమయంలో ఒకే బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది. ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించ డంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ, "ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం చాలా

అవసరం. అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని, మన భద్రత మన చేతుల్లోనే ఉంది' అని అన్నారు. కాలేజీలో శక్తి వారియర్ గ్రూప్ లను ఏర్పాటు చేయాలని, గ్రూప్ ప్రత్యేకతలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజి సిబ్బంది , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తు..

క్వారీ గుంతలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మద్యం మత్తులో మండలంలోని ఓ క్వారీ నీటి గుంతలో పడి వ్యక్తి మృతి సోమవారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ శ్రీనివాసంతి కథనం మేరకు గంగాధరనెల్లూరు మండలం బలిజపల్లి నుంచి సర్వేరెడ్డిపల్లికి వెళ్లే దారిలో క్వారీ వద్ద ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తి కైబల్య నాయక్ (35) గుంతలో పడి మృతి చెందాడు. మద్యం సేవించి వెళుతుండగా రోడ్డు పక్కన ఉన్న క్వారీ గుంతలో పడి ఊపి రాడక అక్కడికక్కడే మృతి చెందినట్లు క్వారీ కూలీలు గుర్తించారు. ఈవిషయంగా క్వారీ మేనేజరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అల్లుడు పై బంధువుల దాడి

నిందితులపై కేసు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: అల్లుడు పై బంధువులు దాడికి పాల్పడిన సంఘటన మండలంలోని టేకు మంద గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాస్ కథనం మేరకు... టేకుమంద గ్రామానికి చెందిన జనార్ధన్ కుమార్తె రూప అదే గ్రామానికి చెందిన రత్తయ్య కుమారుడు జనార్ధనకు ఐదు సంవత్సరాలు క్రితం వివాహమైంది. గత కొంతకాలంగా ఇరువురికి తగాదాలు రావడంతో రూప తన పుట్టింటికి వెళ్ళిపోయింది. జనార్ధనకు తన సర్టిఫికెట్స్ కావాలని వెళ్లి అడగగా రూప, జనార్ధన్ ,యశ్వంత్, రామ్మూర్తి నలుగురు జనార్దన్ పై దాడి చేసి గాయపరిచారు. తలకు గాయం కావడంతో బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేపట్టి మెరుగైన చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నారు. దాడికి పాల్పడ్డ నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : పేదలకు ఇంటి స్థలాలు ఇస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. సోమవారం తెరణి దళితవాడకు చెందిన ప్రజలతో తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఇంటి పట్టాలు కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. పట్టాలు కోరే నిజమైన అర్హుల నుంచి అర్జీలను రెవెన్యూ అధికారులకు అందించారు. అర్జీలను క్షేత్రస్థాయిలో విచారించి ఇంటి స్థలాలు అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా తహశీల్దారు రవికుమార్ మాట్లాడుతూ భూములు పూర్తిగా సర్వే చేసి భూములు ఉన్నచోట పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వేలన్, రూరల్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పట్టణ నాయకులు ముత్తు యేసయ్య, మహేంద్ర, గ్రామ కమిటీ నాయకులు తంగరాజు, రవి, కన్నన్, ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

కలెక్టరేట్‌ను ఆశ్రయించిన బాధితులు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: 'సమస్యలు పరిష్కరించండి..' అంటూ పెద్ద సంఖ్యలో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండీ పెద్ద సంఖ్యలో అర్జీలు ఇచ్చారు.

శ్మశానం స్థలం ఇవ్వండయ్యా

కాణిపాకం పంచాయతీ మాజీ సర్పంచ్ గోపీనాథ్ , గ్రామస్తులు తమ గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 5 వేల మంది జనాభా ఉన్నారని, గ్రామ పంచాయతీకి సంబంధించి గతంలో స్మశాన స్థలం పై ఎండోమెంట్ ఈఓ జోక్యం చేసుకొని హైకోర్టులో కేసులు వేశారని, తీర్పు పంచాయతీకి అనుకూలంగా వచ్చిందని, అయినా హైకోర్టు తీర్పును ఉల్లంఘించి స్మశానానికి సంబంధించిన స్థలాన్ని రెవెన్యూ అధికారులు 1(బి)లో ఎక్కించి డ్రోన్ సర్వే చేసి గుడికి అనుకూలముగా చేసి పంచాయతీకి తీరని అన్యాయం చేస్తున్నారని, గత 17 సంవత్సరాలుగా హక్కు కోసం పోరాడుతున్నామని హైకోర్టు ఆర్డర్ ను అమలు చేసి న్యాయం చేకూర్చాలని కలెక్టర్ ను కోరారు.

క్వారీ లైసెన్స్ రద్దు చేయండి

గ్రామ సమీపంలోని క్వారీ వల్ల ఇబ్బందులు పడుతున్నామంటూ బైరెడ్డిపల్లి మండలం తీర్థగంటూరు గ్రామస్తులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ సమీపంలోని వెంకటేశ్వరరెడ్డి క్వారీ నుండీ భారీ లారీలు తమ గ్రామం వైపు వెళ తుండటం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతింటోందన్నారు.క్వారీ పెళ్లల వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు భయాందోళనకు గురవుతున్నట్లు చెప్పారు. ఇండ్ల గోడలు కూడా నెర్రెలు చీలిపోతున్నట్లు వాపోయారు. తమ గ్రామసమీపంలోని క్వారీ లైసెన్స్‌ను రద్దు చేయాలని కోరారు.

అప్పుల బాధనుండి విముక్తి కల్పించండి

సదుం మండలం ఎరుకులపురం గ్రామానికి చెందిన శంకర, అంజిలు తమ గ్రామస్తులు బాతులు మేపుకునే వృత్తిలో విపరీతమైన నష్టాన్ని చవిచూశామని, వడ్డీలు, కమీషన్లు చెల్లించలేకపోతున్నామని, వడ్డీ వ్యాపారస్తుల బెదిరింపులు ఎదుర్కొంటున్నామని తమ గ్రామంలో ఇప్పటికీ స్థిర నివాసం లేని వారు చాలా మంది ఉన్నారని, స్థిరమైన జీవనోపాధి కల్పించి అప్పుల బాధ నుండి విముక్తి కల్పించాలని కోరారు.

గ్రామ కంఠాని కాపాడండి

గుడిపాల మండలం, పాపిశెట్టిపల్లి గ్రామం, మొగరాలపల్లి

క్వారీ లైసెన్స్ రద్దు చేయాలని నిరసన తెలుపుతున్న మహిళలు

పంచాయితీ గ్రామస్తులు వరలక్ష్మి, పౌలు, తదితరులు తమ గ్రామంలో గ్రామ కంఠం సర్వేనెం. 2లో జీ.సుబ్రమణ్యం నాయుడు, వారి కుటుంబ సభ్యులు సుమారు 50 సెంట్ల భూమిని ఆక్రమించుకుని, వ్యవసాయం, పండ్ల మొక్కలు నాటారని, అదే విధంగా వారి ఇంటికి ఉత్తరం వైపున సుమారుగా 4 వేల అడుగులు గ్రామ కంఠం భూమిని ఆక్రమించుకుని పండ్ల మొక్కలు నాటారని, ప్రశ్నించిన గ్రామస్తుల పై దౌర్జన్యం చేస్తున్నారని గ్రామకంఠం భూమిని సర్వే చేయించి దురాక్రమణ నుంచి విడిపించి తమ గ్రామంలో ఇల్లు లేని వారికి ఇంటి పట్టా మంజూరు చేయాలని గుడి నిర్మించుకోవడానికి స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు.

సమస్యల స్వరం.. స్పందించాలి సత్వరం

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 302 అర్జీలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

జిల్లా నలుమూలల నుండి క్షేత్రస్థాయిలో పరిష్కారానికి నోచుకోని సమస్యల పరిష్కారం కోసం తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీ గడువులోపు పరిష్కారం లభించేలా అధికారులు చొరవ చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్ దేవేందర్ రెడ్డి తో కలిసి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ 163, పంచాయతీరాజ్ 17, గురుకుల పాఠశాల 17, రూరల్ పావర్టీ 15 అర్జీలు వచ్చినట్లుగా అధికారులు ప్రకటించారు.

సంఘంలో ఫ్రాడ్ చేసి డబ్బు తినేశారు : డి.విజయమ్మ, ఏర్పేడు

దాదాపు ఒకటిన్నర లక్షల రూపాయలు గత ప్రభుత్వంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేసిన ఆసరా ధనాన్ని ఏపీఎం పళని కుమార్, సంఘమిత్ర ప్రభావతి అక్రమంగా కాజేశారు. అన్యాయం జరిగిందని కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. న్యాయం జరగలేదు. పైగా మాపైనే అక్రమ కేసులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

వికలాంగ పింఛన్ కోసం 5 ఏళ్లుగా: సుబ్రమణ్యం, నారాయణవనం

నాకు బోధకాలు ఏర్పడి 5 ఏళ్లు గడిచింది. ఆర్థికంగా లేని వాడిని. ప్రభుత్వం మంజూరు చేసే వికలాంగ పింఛన్ కోసం గడిచిన 5 ఏళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అర్జీలు ఇస్తున్నాను. బోదకాలుకు ఇంకా పించను రాలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి పింఛన్ మంజూరు చేయాలి.

'వర్షా'లో మామిడికి రూ.4 బిల్లింగ్ చేశారు : ఎస్‌బిఆర్‌పురం గ్రామస్తులు, వడమాలపేట

జిల్లా అధికారుల మాటలు నమ్మి 8, 4 రూపాయలు ఇస్తామని చెబితేనే మామిడి తోలాం. తీరా ఇపుడు రేణిగుంటలోని శ్రీ వర్ష ఫుడ్ ప్రొడక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లోకేజీకి నాలుగు రూపాయలు ఇస్తామని బిల్లింగ్ వేసి ఇచ్చారు. ఏడాదిపాటు పండించిన మామిడి గిట్టుబాటు ధర లేకుండా ఫ్యాక్టరీలు నిలువునా దోచుకుంటున్నాయి. ఫ్యాక్టరీకి మామిడికాయల లోడ్ దింపినందుకు టన్నుకు రూ.70 లెక్కన ఫ్యాక్టరీవారు మా నుంచి వసూలు చేశారు. నాలుగు రోజులు ఫ్యాక్టరీ వద్దనే ఉన్నందుకు డ్రైవర్‌కు, మాకు భోజనాలు, బండి బాగుగా ఇచ్చుకోవాల్సి వచ్చింది. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రూపాయలు ఎపుడు ఇస్తుందో తెలియదు.

మా పాఠశాలను విలీనం చేయొద్దు : పాలెంకోటవాసులు

వెంకటగిరి మండలం పాలెంకోట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మొక్కలపాడులోని పాఠశాలలో విలీనం చేశారు. రెండు నెలలుగా మా బిడ్డలు బడికి పోవడం లేదు. మూడు కిలోమీటర్ల దూరంలోని మొక్కలపాడుకు వెళ్లాలంటే మార్గమధ్యంలో గొడ్డేరు కొండ వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తుంది. నెలరోజులు రాకపోకలు స్తంభిస్తాయి. మా గ్రామం పూర్తిగా అడవిలోనే ఉన్నందున అడవి జంతువుల దాడి ఉంటుంది. కలెక్టర్ ఆదేశాలతో ఎండిఒ, ఎంఇఒ వచ్చి విచారణ జరిపారు. మా గ్రామస్తులంతా మూకుమ్మడిగా 'మా పాఠశాలే మాకు కావాలి' అని తేల్చి చెప్పాం. ఇంతవరకూ స్పందన లేదు. అందుకే మరోసారి కలెక్టరేట్‌కు వచ్చి జాయింట్ కలెక్టర్‌కు అర్జీ ఇచ్చాం. రైతుకూలి సంఘం నాయకులు వివి రమణయ్య, గాలం తిరుపాలు, స్కూలు కమిటీ ఛైర్మన్ గోనుగొడుగు పుల్లయ్య పాల్గొన్నారు.

సర్పంచి పరం కాకుండా ప్రభుత్వ భూమిని కాపాడండి : సిపిఎం

శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం వద్ద

కెవిబిపురం మండలం కోవనూరు రెవెన్యూలోని సర్వే నంబర్ 262లో ఉన్న 54 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్పంచి ఆక్రమిస్తున్నాడని, ఆ భూమిని కాపాడి పేదలకు పంచిపెట్టాలని కర్లపూడి గ్రామస్తులు మూకుమ్మడిగా సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌కు తరలివచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ మాట్లాడుతూ కర్లపూడి గ్రామానికి సమీపంలోని 54 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్పంచి కబ్జా చేస్తుంటే అడ్డుకుని, తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేసిన ఫలితంగా బోర్డు పెట్టారన్నారు. అయితే బోర్డును పీకేసి మరీ సర్పంచి ఆగడాలు సృష్టిస్తున్నారన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకుని పేదలకు మూపడు సెంట్ల చొప్పున 150 కుటుంబాలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉన్న భూమిని వదిలేసి, శ్రీకాళహస్తికి 20 కిలోమీటర్ల దూరంలోని టిడ్కో ఇళ్లను ఎలా ఇస్తారని మండిపడ్డారు. ఈ మేరకు జేసీకి వినతిపత్రం సమర్పించారు. మధురెడ్డి, వెంకటయ్య, చెంచయ్య, వెంకటేశ్వరరెడ్డి, చెంచు కృష్ణయ్య, కృష్ణయ్య, రామారావు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా ఎరువులు ఇవ్వాలి : వైసిపి

వైసిపి నేతల వినతి

రైతులకు సరిపడా యూరియా, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలని వైసిపి అధినాయకత్వం డిఆర్ఒ నరసింహులుకు వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రెండు లక్షల టన్నుల యూరియా అవసరమని రూ.100 కోట్లు కేటాయించామని, కానీ కూటమి ప్రభుత్వం రూ.40 కోట్లు కేటాయించి ఆ నిధులు సైతం విడుదల చేయలేదన్నారు. యూరియాను బ్లాక్‌లో ఉంచి 100-200 రూపాయలు అదనంగా అమ్ముతున్నారన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రూ.20వేల రూపాయలను అందిస్తామని ప్రకటించి, తీరా అధికారంలోకి వచ్చాక ఇపుడు రాష్ట్రం నుంచి ఐదువేలు, కేంద్రం నుంచి రెండువేలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం, మేయర్ డాక్టర్ శిరీష, మాజీ ఎంఎల్ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పాల్గొన్నారు.

బంగారు కుటుంబంలోకి గీతమ్మను తీసుకోండి...

గుండె జబ్బుతో భర్తను కోల్పోయి చేతిలో చంటి పాపను పెట్టుకుని పింఛను కోసం కలెక్టర్ ఆఫీసు చుట్టూ తిరుగుతున్న గీతమ్మను బంగారు కుటుంబంలోకి తీసుకొని ఆదర్శంగా నిలవాలని కరుణాకర్ రెడ్డి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా గీతమ్మకు శాస్త్ర చికిత్స చేయించి, పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు.

ఆర్పి లతపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ఝాన్సీ లక్ష్మీబాయి జిల్లా సమాఖ్యలో ఆర్పీగా పని చేస్తున్న లతా అనే మహిళ సంఘం సభ్యులకు సంబంధించిన కోటి రూపాయల నగదును తన స్వార్ధ ప్రయోజనాలకు వాడుకోవడం దారుణమని, ఆమెపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నగదును రికవరీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

పనిచేయని ఫోన్లతో అంగన్‌వాడీల నిరసన

పని చేయాలంటే '5జి' ఇవ్వాల్సిందే..!

పాత ఫోన్లు మూటకట్టి 'సిడిపిఒ'లో అప్పగింత

ప్రజాశక్తి - చంద్రగిరి

పనిచేయని పాత ఫోన్లతో తాము అష్టకష్టాలు పడుతున్నామని, పనిచేయాలంటే 5 జి ఫోన్లు ఇవ్వాలి' అని అంగన్‌వాడీలు మూకుమ్మడిగా తమ పాత ఫోన్లను మూటగట్టి సిడిపిఒ కార్యాలయంలో అందజేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. రకరకాల యాప్‌ల పేరుతో అంగన్‌వాడీలపై పనిభారాన్ని నిరసిస్తూ చంద్రగిరిలో నిరసన తెలిపారు. తిరుపతి జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి వాణీశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న నెట్‌వర్కు పనిచేయక అవస్థలు పడుతున్నామన్నారు. నెట్ వర్కు లోపం అయితే లబ్ధిదారులు అంగన్‌వాడీలపై దురుసుగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే 5జి సిమ్ములు, ట్యాబ్‌లు ఇస్తే పనిచేస్తామన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నూతన విద్యావిధానంతో పేదలకు విద్యదూరం : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - క్యాంపస్

నూతన విద్యావిధానంతో పేదలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని, ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణకై పోరాటాలను ఉధృతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్ పిలుపునిచ్చారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్లీనరీ సమావేశం 'మేక్ మై బేబీ జీనియస్' పాఠశాల సెమినార్ హాల్లో సోమవారం జరిగింది. జిల్లా అధ్యక్షులు అక్బర్, వినోద్, గీత అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం ద్వారా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు లక్షలాది మంది విద్యకు దూరమయ్యారన్నారు. విశ్వ విద్యాలయాల్లో పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల స్వయం ప్రాతిపదికత కోల్పోయి ఐసియులో ఉన్నాయన్నారు. పాఠ్యపుస్తకాల్లో చరిత్ర వక్రీకరణ వల్ల వాస్తవికత మరుగున పడుతుందన్నారు. విద్య అనేది వ్యాపారంలా మారి సంతలో సరుకులా మారిపోయిందన్నారు. రాష్ట్రంలో మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే సంస్కరణలు అమలు చేయడం దుర్మార్గమన్నారు. బడుల విలీనంతో ఇప్పటికీ చాలా మంది బడి బయటే ఉన్నారన్నారు. ఉన్నత విద్యలోనూ గందరగోళం నెలకొందని, నేటికీ పీజీ, డిగ్రీ అడ్మిషన్లు మొదలు పెట్టలేదన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి భగత్‌రవి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎస్‌ఎఫ్‌ఐ చేపట్టిన ఉద్యమాలను వివరించారు. ఎస్వీయూలో 'స్వయం' కోర్సులు రద్దు చేసేలా కృషి చేశామన్నారు. తిరుపతిలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, చంద్రగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, పాకాలలో డిగ్రీ కళాశాలలకు సొంత భవనాలను తక్షణమే నిర్మించాలన్నారు. విశ్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టులను తక్షణం భర్తీ చేయాలన్నారు. ఆ కార్యక్రమంలో నాయకులు అశోక్, తేజ, ఉమేష్, నరసన్న, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐఐటీని సందర్శించిన ఒడిస్సా గవర్నర్

ప్రజాశక్తి -ఏర్పేడు

ఏర్పేడు సమీపంలోని ఐఐటిని ఒడిశా గవర్నర్ డాక్టర్ హరి బాబు కంభంపాటి సందర్శించారు. ఇన్స్టిట్యూట్ డీన్లు, హెచ్ఓడీలతో సంభాషించారు. ఐఐటి డైరెక్టర్ కె.ఎన్. సత్యనారాయణ గవర్నర్‌ను కలిసి గత దశాబ్ద కాలంగా ఇన్స్టిట్యూట్ అభివద్ధిపై పౌనెంట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. అనంతరం గౌరవ గవర్నర్ సభలో ప్రసంగిస్తూ, పార్లమెంటు సభ్యుడిగా, బిజెపి అధ్యక్షుడిగా తన పదవీకాలంలో, ఆంధ్రప్రదేశ్ విభజన, పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఇన్స్టిట్యూట్‌లను మంజూరు చేశారని ప్రారంభ వ్యాఖ్యలు చేశారు. నేడు అన్ని సంస్థలు వెలుగులోకి వచ్చి బాగా రాణించడం చూసి సంతోషంగా ఉందన్నారు. ఎన్ ఈ పి 2020 అమలు, పి ఓ ఎస్ సి హెచ్ కేసులను సకాలంలో పరిష్కరించడం, పరిశ్రమలతో భాగస్వామ్యంతో మరిన్ని నైపుణ్య అభివద్ధి కోర్సులను అందించడం, సంస్థ గుర్తించిన ప్రాంతంలో ప్రతి అధ్యాపకుడు సంవత్సరానికి ఒక మొక్కను నాటేలా ప్రోత్సహించడం, మొక్కల కార్బన్ డేటింగ్ మొదలైన వివిధ అంశాలపై ఆయన సంస్థకు సూచించారు. ఐఐటి క్యాంపస్‌లో డి.ఎస్.టి స్థాపించిన టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ఆన్ ప్రెసిషన్ టెక్నాలజీని సందర్శించారు. ఐఐటి డైరెక్టర్ కే ఎన్ సత్యనారాయణ, తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పాల్గొన్నారు.

డయల్ యకువర్ కమిషనర్‌కు 17 సమస్యలు

తిరుపతి టౌన్ : తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్‌యువర్ కమిషనర్, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 30 సమస్యలు వచ్చాయి. ఫోన్ ద్వారా 17 రాగా, నేరుగా 13 సమస్యలు అందాయి. నాలుగేళ్ల క్రితం పైప్‌లైన్ తీసుకున్నా ఇంకా నీటి సరఫరా లేదని, కోటకొమ్మల వీధిలో అనధికార హోటల్ నడుపుతున్నారని డిప్యూటీ కమిషనర్ అమరయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి : ఎపిడబ్ల్యూజెఎఫ్

ప్రజాశక్తి - తిరుపతి సిటి, చిత్తూరు అర్బన్

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఎపిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి నర్సింహులుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపి, జిల్లా నాయకులు శ్రీధర్, తులసీరామ్, జయకుమార్, శ్రీనివాసులు, వాణి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రాన్ని సమర్పించామన్నారు. అర్హులందరికీ అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించాలని, ఇళ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, హెల్త్‌కార్డులు, ఆరోగ్యబీమా అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సంబంధించిన అన్ని కమిటీలను పునరుద్ధరించి, ఈ కమిటీలలో ఎపిడబ్ల్యూజెఎఫ్, ఎపిబిజెఎలకు స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేవారు. జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మికబీమా జర్నలిస్టులకు వర్తింజేయాలని, రైళ్లలో రాయితీ కొనసాగించాలని, ఏసీ బస్సుల్లోనూ రాయితీ కల్పించేలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పిలుపు మేరకు సోమవారం చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రకాష్, నాయకులు జయచంద్ర, నీరజాక్షులు, కృపానందరెడ్డి, కేశవులు, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

అవయవదానంతో జీవించే భాగ్యం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

మనిషి మరణించినా అవయవాలను దానం చేయడం ద్వారా జీవించే భాగ్యం కలుగుందని, ఇది అవయవదానంతోనే సాధ్యమని స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్‌వి కుమార్, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి అన్నారు. ప్రతి ఏటా ఆగస్టు 3న జాతీయ అవయవదాన దినోత్సవం జరుపుకుంటామన్నారు. అవయవదానం రెండు రకాలుగా ఉంటుందని, ఒకటి జీవించి ఉన్నపుడు కిడ్నీ, లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్లలో ఆ వెసులుబాటు ఉంటుందన్నారు. రెండవది బ్రెయిన్‌డెడ్ అయినవారు మిగిలిన అవయవాలను కొంత సమయం లోపు అవయవాలను ఉపయోగించుకోవచ్చు. స్వచ్ఛందంగా అవయవదానం నమోదు చేసుకోదలచిన వారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయాలో ఇప్పటివరకూ బ్రెయిన్‌డెడ్ అయినవారి నుంచి 20 మందికి హార్ట్ ఆపరేషన్ చేశామన్నారు. స్వచ్ఛందంగా అవయవదాన రిజిస్ట్రేషన్లు చేసుకున్నవారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ అనీల్‌కుమార్, అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ అలోక్‌సమంత్ రే, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి డాక్టర్ శివరామకృష్ణా, అలైడ్ హెల్త్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మధుబాబు, ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపల్ కె.మాధవి, నిర్వాహకులు ఎంఎస్‌డబ్ల్యూ ప్రసాద్ పాల్గొన్నారు.

పిడుగుపాటుకు పది మేకలు మృతి

ప్రజాశక్తి -ఏర్పేడు

ఏర్పేడు మండలం, చింతలపాలెం గ్రామానికి చెందిన ఓ రైతుకు సంబంధించి సోమవారం పిడుగుపాటుకు పది మేకలు చనిపోయాయి. గ్రామస్తుల వివరాల మేరకు.. చింతలపాలెం గ్రామానికి చెందిన భీమవరం పెంచలయ్య తండ్రి భీమవరం గడ పెంచలయ్య చింతలపాలెం సమీప ప్రాంతాల్లో ప్రతి దినం మేకలను మేపడానికి వెళ్లేవాడు. ఈ మేకలను ఆధారంగా చేసుకుని అతను తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం మేకలను మేతకు తీసుకెళ్లడంతో సాయంత్రం ఇంటికి తీసుకెళ్లే క్రమంలో ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రావడంతో పిడుగుపాటుకు గురై పది మేకలు చనిపోయాయి.స్వల్ప గాయాలతో రైతు బతికి బయట పడ్డాడు. మేకలే జీవనాధారంగా బతుకుతున్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
రొంపిచర్ల మండల ప్రజలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు
ప్రజాశక్తి దిన పత్రిక 45వ వసంతం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు
యస్. మధుసూదన్ రెడ్డి
మండల అభివృద్ధి అధికారి,
పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది
రొంపిచర్ల మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
యస్. రామ్ ప్రసాద్‌రెడ్డి, ఎ.ఇ
విద్యుత్ శాఖా కార్యాలయం, రొంపిచర్ల మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
యం.పి.డి.ఓ, ఉపాధి హామీ ఎ.పి.ఓ, ఫీల్డ్ అసిస్టెంట్స్ మరియు ఉపాధి హామీ సిబ్బంది
పులిచర్ల మండలం, చిత్తూరు జిల్లా.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
ఆర్. జయసింహ, తహశీల్దారు
పులిచర్ల మండలం.
మరియు వి.ఆర్.ఓలు, సిబ్బంది

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45 వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు మరియు సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
N. Indira, MEO-1
D. Srinivasulu, MEO-2
మండల విద్యాశాఖ కార్యాలయం
రొంపిచర్ల మండలం.

ప్రజాశక్తి 45 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీ జి.రాజశేఖర్ బాబు, M.Sc
మండల అభివృద్ధి అధికారి మరియు
పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది
పులిచర్ల మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
యం. రామకృష్ణ నాయక్,
పంచాయితీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
పులిచర్ల మండలం.